News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 04 | సంచిక :362 | ఖమ్మం | బుధవారం ఫిబ్రవరి 11, 2026 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



## సంస్కృతి, ప్రగతికి చిహ్నంగా బస్తర్

### ప్రధాని మోదీ వ్యాఖ్య

దిల్లీ: ఒకప్పుడు మావోయిస్టుల కంచుకోటగా ఉన్న బస్తర్, ఇప్పుడు గొప్ప సంస్కృతి, ప్రగతి, ఆత్మ విశ్వాసానికి చిహ్నంగా మారిందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ఈ నెల 7 నుంచి 9 వరకు జరిగిన 'బస్తర్ పండుమ్'పై ఆయన ప్రశంసలు

- మిగతా2లో



## దేశ ప్రయోజనాలను మోదీ తాకట్టు పెట్టారు

### అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఖర్గే

దిల్లీ: భారత్, అమెరికా వాణిజ్య ఒప్పందంపై కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే మండిపడ్డారు. ఈ ఒప్పందం భారత్ వ్యూహాత్మక ప్రయోజనాలను తాకట్టు పెట్టిందని, మోదీ ప్రభుత్వ ద్రోహాన్ని బయట పెట్టిందని విమర్శించారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని 'బలవంతంగా లొంగిపోవడమే' అంటూ మంగళవారం 'ఎక్స్' వేదికగా ఖర్గే పోస్టు పెట్టారు.

- మిగతా2లో



బీఆర్ఎస్


# నాఫోన్ ట్యాప్ చేస్తోంది

**నేను మాట్లాడింది వాళ్లకు తెలిసిపోతోంది**

**ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ అవుతూనే ఉంది**

- ఎక్విప్మెంట్ వాళ్ల దగ్గరే ఉన్నట్టుంది
- దీనిని ప్రభుత్వం సీరియస్ గా తీసుకుంటది.
- ఎంత మంది ఎక్కడి నుంచి వింటున్నారనేది ఎంక్వైరీ చేస్తం
- వారిపైనా చట్ట రీత్యా చర్యలు ఉంటాయ్
- ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం
- మున్సిపల్‌ఎన్నికల్లో 80 శాతానికి పైగా సీట్లు గెలుస్తం
- రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి

బీఆర్ఎస్ నేతలు ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడుతున్నారేమోననే అనుమానం వస్తోందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తాను సమీక్షలో మాట్లాడిన విషయాలు బయటకు లీక్ అయ్యాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఖమ్మం జిల్లా ఎదులాపురం పురపాలక ఎన్నికలపై అధికారులతో నిర్వహించిన సమీక్షలో మాట్లాడిన విషయాలు బయటకు లీక్ కావడంపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగులతో మాట్లాడిన మాటలు ఎలా విన్నారో పూర్తిస్థాయిలో విచారణ చేయిస్తానని ఆయన అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.



## స్పీకర్‌పై అవిశ్వాసం

- ఆయన తొలగింపునకు 118 మంది ఎంపీల నోటీసు
- ఓం బిర్లా పక్షపాతంతో వ్యవహరిస్తున్నారని ఆరోపణ
- చర్చ పూర్తయ్యేవరకు విధులకు దూరంగా సభాపతి
- నిబంధనల మేరకు చర్య తీసుకోవాలని అధికారులకు ఆదేశం

దిల్లీ: లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తొలగింపునకు తీర్మానం ప్రవేశపెట్టాలంటూ కాంగ్రెస్ నేతృత్వంలో 118 మంది విపక్ష ఎంపీలు మంగళవారం లోక్‌సభ సెక్రటరీ జనరల్ ఉత్పల్ కుమార్ సింగ్‌కు నోటీసు సమర్పించారు. సభను నిర్వహించడంలో బిర్లా తీవ్ర పక్షపాత వైఖరితో వ్యవహరిస్తున్నారని, రాజ్యాంగబద్ధ కార్యాలయాన్ని దుర్వినియోగం చేస్తున్నారని వారు ఆరోపించారు. కాంగ్రెస్ సభ్యులపై ఆయన కొన్ని తప్పుడు ఆరోపణలు చేశారని కూడా దానిలో

- మిగతా2లో

## తెలంగాణపై కేంద్రం తీవ్ర వివక్ష



**రాజకీయ దురుద్దేశంతో నిధుల్లో కోత**

**రాష్ట్రం ఇచ్చేది రూ.1.33 లక్షల కోట్లు.. తిరిగొచ్చేది రూ.51 వేల కోట్లే**

**మంత్రి తుమ్మల ధ్వజం**

కేంద్ర ప్రభుత్వం రాజకీయ దురుద్దేశంతో తెలంగాణపై తీవ్ర వివక్ష చూపుతూ..దగా చేస్తోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధ్వజమెత్తారు. కేంద్ర బడ్జెట్‌లో చేర్చాలంటూ రాష్ట్రం పంపిన ప్రతిపాదనలలో

- మిగతా2లో



## 17న భారత్‌కు ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్

దిల్లీ: మూడు రోజుల పర్యటన కోసం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ ఈ నెల 17న భారత్ రానున్నారు. ఆయన ప్రధాని మోదీతో చర్చలు జరుపుతారు. వాణిజ్యం, రక్షణ వంటి కీలక రంగాల్లో రెండు దేశాల మధ్య బంధాన్ని బలోపేతం చేయడంపై ఇరువురు నేతలు దృష్టిసారిస్తారు. మెక్రాన్ 17న ముంబయిలో అడుగుపెడతారు. అక్కడ

- మిగతా2లో

## అమెరికాతో బంగ్లాదేశ్ వాణిజ్య ఒప్పందం

### ఢాకా ఉత్పత్తులపై 1 శాతం తగ్గిన సుంకాలు

ఢాకా: అమెరికా, బంగ్లాదేశ్ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాన్ని ఖరారు చేసుకున్నాయి. దీంతో బంగ్లాపై సుంకాలు ప్రస్తుతమున్న 20 శాతం నుంచి.. 19 శాతానికి తగ్గనున్నాయి. అమెరికా

- మిగతా2లో





## మున్సి'పోల్స్' నేడే

- ఏడు కార్పొరేషన్లు, 116 మున్సిపాలిటీల్లో నేడు పోలింగ్.. ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 వరకు ఓటింగ్
- రీపోలింగ్ అవసరమైతే రేపు నిర్వహణ
- మక్తల్ ఆరో వార్డు ఎన్నిక వాయిదా
- 13న లెక్కింపు.. 16న మేయర్, ఛైర్‌పర్సన్ల ఎన్నిక



రాష్ట్రంలో 'పుర'పోరుకు రంగం సిద్ధమైంది. ఏడు నగరపాలక సంస్థల్లోని 412 డివిజన్లు, 116 పురపాలక సంఘాల్లోని 2,569 వార్డుల్లో బుధవారం ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాట్లు చేసింది. ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. రీపోలింగ్ అవసరమైతే 12న నిర్వహిస్తారు. అన్ని పోలింగ్ కేంద్రాల లోపల, బయట వెబ్‌కాస్టింగ్ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. పోలింగ్ జరిగే ప్రాంతాల్లో బీఎన్ఎస్ఎస్ 163 సెక్షన్ అమలులో

- మిగతా2లో

## నా పేరును మార్చడానికి మీరెవరు?

- మా తల్లి పెట్టిన పేరును మార్చి పిలువడమేమిటని ఆగ్రహం
- అవసరమైతే రేవంత్ ఖాన్‌గా మార్చుకోవాలని ఎద్దేవా
- అన్ని స్థానాల్లో మజ్లిస్ పార్టీ ఎందుకు పోటీ చేయడం లేదని నిలదీత


మా తల్లి పెట్టిన పేరును మార్చి పిలవడానికి మీరెవరంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాను ఎవరికో దత్తపుత్రుడినని, కల్వకుంట్ల కిషన్ రావు అని పేరు మార్చుకోవాలని ముఖ్యమంత్రి విమర్శలు చేయడం ఏంటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పేరు మార్చి పిలవడం

- మిగతా2లో



## నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

- 14న రాష్ట్ర బడ్జెట్
- తొలి రోజు ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించనున్న గవర్నర్ అబ్దుల్ నజీర్
- 20కిపైగా ప్రాధాన్య అంశాలపై చర్చకు సిద్ధమైన అధికారపక్షం
- తొలిరోజు సమావేశానికి హాజరవ్వాలని వైకాపా నిర్ణయం



# మున్సి'పోల్స్' నేడే

- మొదటి పేజీ తరువాయి

ఉంటుందని పేర్కొంది. ఓట్ల లెక్కింపు 13న జరుగుతుంది. 16న కార్పొరేషన్ల మేయర్లు, ఉపమేయర్లు, మున్సిపాలిటీల ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్ల పదవులకు పరోక్ష ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం ఏడు నగరపాలక సంస్థల్లోని 414 డివిజన్లకు, 116 పురపాలికల్లోని 2,582 వార్డులను ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. ఇందులో రెండు డివిజన్లు, 12 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. మక్తల్‌లోని ఆరో వార్డు భాజపా అభ్యర్థి మృతి వల్ల అక్కడ ఎన్నిక వాయిదా పడింది. మిగిలిన 412 డివిజన్లు, 2,569 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం 12,944 మంది బరిలో ఉన్నారు. 16,382 బ్యాలెట్ బాక్స్‌లను ఉపయోగించనున్నారు. 1,379 మంది రిటర్నింగ్ అధికారులు, 41,773 మంది సిబ్బంది విధుల్లో పాల్గొననున్నారు. కార్పొరేషన్ల వారీగా చూస్తే 412 డివిజన్లలో 2,225 మంది పోటీ చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ 410, భారాస 401, భాజపా నుంచి 382 మంది ఉన్నారు. 2,174 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. అత్యధికంగా కరీంనగర్‌లో 66 డివిజన్లకు 398 మంది పోటీ పడుతున్నారు.

పురపాలికల వారీగా చూస్తే మొత్తం 2,569 వార్డులలో 10,719 మంది పోటీ చేస్తున్నారు. ఇందులో కాంగ్రెస్ నుంచి 2,538, భారాస 2,478, భాజపా నుంచి 2,252 మంది బరిలో ఉన్నారు. 6,017 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్‌లో అత్యధికంగా 49 వార్డులకు 314 మంది పోటీ చేస్తున్నారు.

**ఓటర్ స్లిప్పుల పంపిణీ**

ఎన్నికల కోసం డివిజన్లు, వార్డుల వారీగా ఫొటో ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తయింది. ఎన్నికల సంఘం రూపొందించిన టీపోల్ యాప్‌లోకి వెళ్లి ఓటర్ గుర్తింపు కార్డు(ఎపిక్) నంబరు సాయంతో స్లిప్పులను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. పోలింగ్ కేంద్రాన్ని గుర్తించడానికి దీనిని ఉపయోగించవచ్చు. ఓటర్ల సహాయం కోసం 92400 21456 నంబరుతో కాల్ సెంటర్ ఏర్పాటు చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని కోరారు. స్థానిక పాలనను బలోపేతం చేయడంలో ప్రతి ఓటు కీలకపాత్ర పోషిస్తుందన్నారు. అధికారులు ఇంటింటికి పంపిణీ చేసిన ఓటరు స్లిప్పులతోపాటు ఏదైనా ఆమోదిత గుర్తింపు కార్డుతో ఓటు వేయవచ్చని చెప్పారు.

# తెలంగాణపై కేంద్రం తీవ్ర వివక్ష

- మొదటి పేజీ తరువాయి

ఒక్కదాన్ని కూడా కేంద్రం పరిగణనలోకి తీసుకోలేదని మండిపడ్డారు. రాష్ట్రం నుంచి వివిధ పన్నుల రూపంలో రూ.1,33,208 కోట్లు కేంద్ర ఖజానాకు వెళ్తుండగా..అన్ని కేంద్ర పథకాలతో కలిపి కేవలం రూ.51 వేల కోట్లు మాత్రమే తిరిగి రాష్ట్రానికి వస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం రుణమాఫీ, రైతు భరోసా, పంట కొనుగోళ్లు, సాగునీటి ప్రాజెక్టులు, ఉచిత విద్యుత్ వంటి పథకాలపై భారీగా ఖర్చు చేస్తోందని, ఈ పరిస్థితుల్లో కేంద్రం నుంచి రావాల్సిన న్యాయమైన వాటా రాకపోవడం రాష్ట్ర ప్రగతికి అడ్డంకిగా మారుతోందని ఆవేదన వ్యక్తంచేశారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు, భాజపా ఎంపీలు రాష్ట్రానికి రావాల్సిన న్యాయమైన వాటాకోసం కేంద్రంతో పోరాటానికి తమతో కలిసి రావాలని కోరారు. మంగళవారం తుమ్మల విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**కేంద్రంపై ఆధారపడేలా చేయాలనే వ్యూహం**

జీఎస్టీ సవరణల కారణంగా రాష్ట్రం ఇప్పటికే ఏడాదికి సుమారు రూ.8 వేల కోట్లు నష్టపోతోంది. మరోవైపు రంగాల వారీగా రాష్ట్రాల ప్రత్యేక గ్రాంట్లకు కోత పెట్టడం వల్ల తెలంగాణకు మరో రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లే ప్రమాదం ఉంది. 15వ ఆర్థిక సంఘం సూచించిన రెవెన్యూ లోటు గ్రాంట్లను 16వ ఆర్థిక సంఘం పూర్తిగా పక్కన పెట్టడంతో రాష్ట్రాల ఆర్థిక స్వాతంత్ర్యం దెబ్బతింటోంది. బలమైన రాష్ట్రాలను బలహీనపరిచి, ఆర్థికంగా తమపై ఆధారపడేలా చేయాలనే రాజకీయ ఉద్దేశం ఇందులో ఉన్నట్లు కనిపిస్తోంది. అన్ని రాష్ట్రాలకు సమన్యాయం జరిగినప్పుడే..దేశం సమగ్రాభివృద్ధి సాధించడం, వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడం సాధ్యమవుతుందనే సత్యాన్ని గుర్తెరగాలి.

**భాజపా ఎంపీలు అన్యాయాన్ని ప్రశ్నించరేం?**

తెలంగాణ నుంచి ప్రాతినిధ్యం వహించే ఇద్దరు కేంద్ర మంత్రులు, భాజపా ఎంపీలు రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పదేళ్లలో ఏనాడూ ప్రశ్నించకపోగా.. రాష్ట్ర ఖజానాకు కేంద్రమే పూర్తి నిధులు సమకూరుస్తుందన్నట్లు మాట్లాడటం విడ్డూరంగా ఉంది. జాతీయ రహదారుల నిర్మాణాలకు వెచ్చించే సొమ్మును కూడా రాష్ట్రానికి విడుదలచేసే నిధులుగా చూపుతూ భాజపా నేతలు గొప్పలు చెబుతున్నారు. ఆ రహదారుల నిర్మాణ ఖర్చును టోల్‌ఛార్జీల రూపంలో మళ్లీ ప్రజల నుంచే వసూలు చేస్తారనే విషయాన్ని వాళ్లు విస్మరిస్తున్నారు' అని తుమ్మల ధ్వజమెత్తారు.

**వసూలు చేసేది రూపాయి.. తిరిగి ఇచ్చేది 30 పైసలు**

"2018-19, 2022-23 మధ్య కాలంలో కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా పన్నుల రూపంలో రూ.90.80 లక్షల కోట్లు వసూలు చేసింది. అందులో దక్షిణాది రాష్ట్రాల వాటా రూ.22.86 లక్షల కోట్లుకాగా..ఆయా రాష్ట్రాలకు కేంద్రం తిరిగి ఇచ్చింది కేవలం 16.3 శాతం మాత్రమే. కేంద్ర ప్రభుత్వం దక్షిణాది రాష్ట్రాల నుంచి పన్నుల రూపంలో వసూలుచేసిన రూపాయికి.. సగటున 30 పైసలే తిరిగి ఇస్తోంది. ఇదే సమయంలో బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ లాంటి ఉత్తరాది రాష్ట్రాలకు రూపాయికి..రూ.4 చొప్పున తిరిగి ఇస్తోంది. ఎక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను శిక్షించడం, తక్కువ పన్నులు చెల్లించే రాష్ట్రాలను ప్రోత్సహించడం కేంద్ర విధానంగా మారింది. ఉదాహరణకు 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి రూ.1,33,208 కోట్లు పన్నుల రూపంలో కేంద్ర ఖజానాకు వెళ్లగా..కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి పన్నుల రూపంలో రూ.27,050 కోట్లు, గ్రాంట్ల రూపంలో రూ.7,913 కోట్లు, కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రూ.16,762 కోట్ల చొప్పున మొత్తంగా రూ.51,725 కోట్లు వచ్చాయి. ఈ విషయాన్ని ఇటీవల పార్లమెంటులో ఓ ప్రశ్నకు సమాధానంగా కేంద్ర మంత్రి స్వయంగా వెల్లడించారు"

# నేటి నుంచి అసెంబ్లీ సమావేశాలు

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఉదయం 10 గంటలకు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగించనున్నారు. మరోవైపు తొలిరోజు గవర్నర్ ప్రసంగం వరకు మాత్రం సభకు హాజరవ్వాలని వైకాపా నిర్ణయించింది. తర్వాత సమావేశాలకు ఆ పార్టీ సభ్యులు హాజరవుతారా? లేదా? అనేదానిపై స్పష్టత లేదు. వైకాపా హయాంలో తిరుమల లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగించి అపచారానికి పాల్పడడంపై, పరకామణిలో చోరీని సెటిల్‌మెంట్ చేసిన ఘోరం సహా... ఇతర అంశాలపైనా సభా వేదికగా చర్చించేందుకు అధికార పక్షం సిద్ధమవుతోంది. అమరావతి నిర్మాణంలో పురోగతి, సూపర్-6 అమలు, పెట్టుబడులు, సంక్షేమానికి ప్రాధాన్యం, విద్యా రంగంలో సంస్కరణలు, సామూహిక గృహప్రవేశాలు వంటి మొత్తం 20కిపైగా ప్రాధాన్య అంశాలపై చర్చించాలని అధికార తెదేపా బీఏసీ సమావేశంలో కోరనుంది. గతేడాది మాదిరిగానే ఇప్పుడు కూడా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు మూడు రోజులపాటు క్రీడా పోటీలు నిర్వహించనున్నారు. మార్చి 5 నుంచి 7 వరకు ఈ పోటీలు ఉండనున్నాయి. బడ్జెట్ సమావేశాలు మార్చి 12 వరకు కొనసాగే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు మంగళవారం లోక్‌భవన్‌కు వెళ్లి గవర్నర్ అబ్దుల్ నజీర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో.. తొలిరోజున ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించాలని ఆహ్వానించారు. సమావేశాలకు చేపట్టిన ఏర్పాట్లను వివరించారు. స్పీకర్‌తోపాటు అసెంబ్లీ సెక్రటరీ జనరల్ సూర్యదేవర ప్రసన్నకుమార్ కూడా ఉన్నారు. గవర్నర్ ప్రసంగం ముగిశాక తొలిరోజు సభ వాయిదా పడనుంది. తర్వాత శాసనసభ వ్యవహారాల సలహా మండలి(బీఏసీ) సమావేశం స్పీకర్ అయ్యన్నపాత్రుడు అధ్యక్షతన చేపట్టనున్నారు. ప్రస్తుత సమావేశాలకు సంబంధించి ఎజెండాను, ఏ రోజు ఏ చర్చ చేపట్టాలనేది, మొత్తమ్మీద ఎన్ని పని దినాలు సమావేశాలు నిర్వహించాలనేదీ అందులోనే ఖరారు చేస్తారు.

**సమావేశాలిలా..!**

ప్రాథమిక సమాచారం మేరకు తొలిరోజైన బుధవారం గవర్నర్ ప్రసంగం తర్వాత సభ వాయిదా పడనుంది.

12, 13 తేదీల్లో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, చివర్లో ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం ఉంటాయి.

14న ప్రభుత్వం సభలో బడ్జెట్‌ను ప్రవేశపెడుతుంది.

శివరాత్రి నేపథ్యంలో 15(ఆదివారం), 16న సెలవు ఇచ్చే అవకాశం.

17 నుంచి రెండు మూడు రోజులపాటు బడ్జెట్‌పై సాధారణ చర్చ.

ఆ తర్వాత శాఖల వారీగా గ్రాంట్లు, డిమాండ్లపై చర్చ కొనసాగే అవకాశం.

ఈ సమావేశాల్లో ప్రభుత్వం నాలుగు ఆర్డినెన్సుల స్థానంలో బిల్లులను సభలో ప్రవేశపెట్టనుంది.

# స్పీకర్‌పై అవిశ్వాసం

-మొదటిపేజీ తరువాయి

పేర్కొన్నారు. రాజ్యాంగంలోని 94(సి) అధికరణం కింద లోక్‌సభలో కాంగ్రెస్‌పక్ష ఉపనేత గౌరవ్ గొగొయ్, చీఫ్ విప్ కె.సురేశ్, విప్ మహమ్మద్ జావెద్ తదితరులు నోటీసును అందజేశారు. కాంగ్రెస్, డీఎంకే, సమాజ్‌వాదీ, వామపక్షాలు, ఆర్జేడీ, శివసేన-యూబీటీ, ఎన్సీపీ-ఎస్పీ తదితర పార్టీల సభ్యులు దీనిపై సంతకాలు చేశారు. లోక్‌సభ విపక్షనేత రాహుల్‌గాంధీ మాత్రం సంతకం చేయలేదు. తృణమూల్ తరఫున ఎవరి ప్రాతినిధ్యం లేదు. నిబంధనల ప్రకారం ఈ అంశంపై చర్చ పూర్తయ్యేవరకు సభకు రాకూడదని ఓం బిర్లా నిర్ణయించుకున్నారు. 1) నరవణె రచించిన పుస్తకంపై మాట్లాడేందుకు రాహుల్‌గాంధీకి అవకాశం ఇవ్వకపోవడం 2) మాజీ ప్రధానమంత్రులపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేసిన భాజపా ఎంపీ నిశికాంత్ దుబెపై చర్యలు తీసుకోకపోవడం 3) ఎనిమిది మంది ఎంపీలను సస్పెన్షన్‌లో ఉంచడం.. ఈ మూడింటికి నిరసనగా స్పీకరుపై అవిశ్వాసాన్ని ప్రవేశపెట్టాలని విపక్షం తీర్మానించింది. కొందరు కాంగ్రెస్ ఎంపీలు ప్రధానమంత్రి సీటు వద్దకు వెళ్లి అవాంఛనీయ ఘటనలకు పాల్పడవచ్చన్న పక్కా సమాచారంతో సభకు రావద్దని ప్రధానికి తానే సూచించినట్లు స్పీకర్ ఇటీవల చెప్పడం కూడా ప్రతిపక్షాలకు ఆగ్రహం కలిగించింది.

**మాట్లాడే అవకాశమే ఇవ్వడం లేదు: గొగొయ్**

స్పీకర్‌పై వ్యక్తిగత గౌరవం ఉన్నా అసాధారణ పరిస్థితుల్లోనే అవిశ్వాస తీర్మానం తీసుకురావాల్సి వచ్చిందని కాంగ్రెస్ ఎంపీ మాణికం ఠాగూర్ ఎక్స్‌లో పేర్కొన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మాత్రమే కాకుండా చాలా సందర్భాల్లో రాహుల్‌గాంధీ మాట్లాడేందుకు అనుమతి ఇవ్వడం లేదని విపక్షాలు ఆరోపిస్తున్నాయి. న్యాయసమ్మతమైన ప్రజా సంబంధిత అంశాలు లేవనెత్తనీయకుండా స్పీకర్ తమను అడ్డుకుంటున్నారని విమర్శిస్తున్నాయి. విపక్ష నేతలు ముందుగా రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో సమావేశమై నోటీసుపై తుది నిర్ణయం తీసుకున్నారు. తొలుత ఇచ్చిన నోటీసును మధ్యాహ్నం వెనక్కి తీసుకుని, తేదీని సరిచేసి మరొకటి ఇచ్చారు. నోటీసును పరిశీలించి నిబంధనల మేరకు తగిన చర్యలు చేపట్టాలని సెక్రటరీ జనరల్‌ను స్పీకర్ ఆదేశించారు. విరామం తర్వాత జరిగే రెండో విడత సమావేశాల్లో మార్చి 9న ఇది సభ పరిశీలనకు రానుందని సమాచారం. తీర్మానం చర్చకు వస్తే స్పీకర్ తన వాదన వినిపించేందుకు అవకాశం లభిస్తుంది. ముందుగా స్పీకర్‌కు లేఖరాసి అభ్యంతరాలను తెలియజేయాలని, 2-3 రోజుల్లో స్పందన రాకపోతే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టవచ్చని తృణమూల్ కాంగ్రెస్ అభిప్రాయం.

**బడ్జెట్‌పై మొదలైన చర్చ**

లోక్‌సభలో మంగళవారం విపక్ష నిరసనలు కొనసాగాయి. ప్రశ్నోత్తరాల సమయంలోనూ నినాదాలు ఆగలేదు. సభాపతి స్థానాన్ని విపక్ష సభ్యులు చుట్టుముట్టి ఆందోళన వ్యక్తంచేశారు. అయితే మధ్యాహ్నం తర్వాత బడ్జెట్‌పై చర్చను ప్రారంభించగలిగారు. రాత్రి 8 గంటల వరకు పలువురు సభ్యులు మాట్లాడారు. భాజపాయేతర పార్టీల ఏలుబడిలో ఉన్న రాష్ట్రాలకు కేంద్రం నిధులు ఇవ్వడం లేదని తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, శివసేన (యూబీటీ) సభ్యులు ఆరోపించారు. పన్నులు, ద్రవ్యోల్బణం ద్వారా పేదల్ని దోచుకుని కుబేరులకు మాత్రం రాయితీలు ఇస్తున్నారని విమర్శించారు. పుట్టుక నుంచి చావు వరకు ప్రతిదశలో వాడే వస్తువులపైనా పన్ను పడుతోందన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ గురువారం మధ్యాహ్నం మాట్లాడే అవకాశం ఉంది. చర్చను విపక్ష నేత రాహుల్‌గాంధీ ప్రారంభించాలని పలువురు విపక్షనేతలు కోరుకున్నా తాను అలాచేస్తే అధికారపక్షం 'కల్పిత అవాంతరాలతో' కీలకచర్చను పక్కదారి పట్టిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. బుధవారం ఆయన మాట్లాడే అవకాశం ఉంది.

# సంస్కృతి, ప్రగతికి చిహ్నంగా బస్తర్

-మొదటిపేజీ తరువాయి

కురిపించారు. ఈ వేడుకలో బస్తర్ ప్రాంతపు గొప్ప సంస్కృతి, సంప్రదాయాలు, గిరిజన వారసత్వాన్ని అద్భుతంగా ప్రదర్శించారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. 'గతంలో బస్తర్ అనగానే మావోయిజం, హింస, వెనుకబాటుతనం గుర్తుకు వచ్చేవి. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నేడు బస్తర్ ప్రాంతం అభివృద్ధి చెందుతోంది. స్థానిక ప్రజల్లో ఆత్మ విశ్వాసం పెరుగుతోంది. ఈ ప్రాంతం భవిష్యత్తులోనూ శాంతి, ప్రగతి, సాంస్కృతిక గౌరవంతో నిండి ఉండాలని నేను ఆశిస్తున్నాను'

అని 'ఎక్స్' వేదికగా మోదీ పోస్టు పెట్టారు. ఈ నెల 7న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రారంభించిన ఈ ఉత్సవం, గిరిజనులు హస్తకళలు, స్థానిక వంటకాలు, సంప్రదాయ గిరిజన నృత్యాలు, జానపద గీతాలతో బస్తర్ వైభవాన్ని చాటి చెప్పింది.

## నా పేరును మార్చడానికి మీరెవరు?

- మొదటి పేజీ తరువాయి

సరికాదని అన్నారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి మధ్య ఏమైనా ఉంటే వారే తేల్చుకోవాలని, తనను మధ్యలోకి లాగవద్దని సూచించారు. అంతగా అవసరమైతే మీరు రేవంత్ ఖాన్ అని మార్చుకోవచ్చని, తమకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు. కానీ మా తల్లి పెట్టిన పేరును మార్చడానికి మీరెవరని ప్రశ్నించారు. వ్యక్తిగత విమర్శలు సరికాదని హితవు పలికారు. మజ్లిస్ పార్టీతో కలిసి ముందుకు సాగినన్ని రోజులు మేం నిలదీస్తూనే ఉంటామని అన్నారు. తెలంగాణలో అన్ని స్థానాల్లో మజ్లిస్ పార్టీ ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్నించారు.కేసీఆర్‌ను అరెస్టు చేయాలంటూ మాకు చెప్పడమేమిటని ప్రశ్నించారు. కేసీఆర్‌ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం అరెస్టు చేస్తే ఎవరూ అడ్డురాకుండా తాను చూసుకుంటానని అన్నారు. కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత రేవంత్ రెడ్డిదా? లేక కిషన్ రెడ్డిదా? తెలంగాణ ప్రజలు ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. సోనియా గాంధీ, రాహుల్, ప్రియాంకలు ఒక్కసారైనా కేసీఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడారా అని ప్రశ్నించారు.బీజేపీ ఎప్పుడూ బీఆర్ఎస్ పార్టీతో కలవలేదని స్పష్టం చేశారు. గతంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేశాయని గుర్తు చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలను రెండేళ్లు పూర్తయినా అమలు చేయలేదని విమర్శించారు. మక్తల్ బీజేపీ అభ్యర్థి మహదేవప్ప మృతికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించాలని అన్నారు.

# విశాఖ మెట్రో.. ముందడుగు

-మొదటిపేజీ తరువాయి

తయారుచేసింది. వీటిలో మొదటిదశ పనులకు రెండుచోట్లా కలిపి రూ.22,507 కోట్లు అవసరమని అధికారులు అంచనాలు వేశారు. విశాఖ ప్రాజెక్టుకు రూ.11,498 కోట్లు, విజయవాడ ప్రాజెక్టుకు రూ.11,009 కోట్లు ప్రతిపాదించారు.

**ఈక్విటీ షేర్‌లో సగానికి కేంద్రం ఓకే**

మెట్రో రైలు కొత్త పాలసీ-2017 ప్రకారం విశాఖ ప్రాజెక్టుకు మొత్తం ఈక్విటీ షేర్ 40%లో కేంద్రం 20% నిధులు సమకూర్చేందుకు అంగీకరించింది. మిగతా 20% నిధులు రాష్ట్రప్రభుత్వం పెట్టుకోవాలి. తొలిదశలో రూ.11,498 కోట్లతో చేపట్టనున్న ప్రాజెక్టు అంచనా వ్యయంలో 40% ఈక్విటీ షేర్‌గా నిర్ణయించారు. మిగతా 60% నిధులు ఏడీబీ, ఏఐఐబీ, ప్రపంచబ్యాంకుల నుంచి సాఫ్ట్‌లోన్‌గా సేకరిస్తారు. ఇందుకు కేంద్రం హామీ ఇస్తుంది. రాష్ట్రప్రభుత్వం 30 ఏళ్లలో రుణం తిరిగి చెల్లించాలి.

విశాఖలో తొలిదశలో మూడు కారిడార్లు ప్రతిపాదించారు. స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది కూడలి వరకు, రెండోది గురుద్వారా నుంచి పాత పోస్టాఫీసు, మూడోది తాటిచెట్లపాలెం నుంచి చినవాల్తేరు వరకు కలిపి మొత్తం 46.23 కిలోమీటర్లలో కారిడార్లు ఏర్పాటు చేయనున్నారు.

రెండోదశలో కొమ్మాది నుంచి భోగాపురం విమానాశ్రయం వరకు 30.67 కిలోమీటర్లలో మరో కారిడార్ ప్రతిపాదించారు. ఇందుకోసం రూ.5,734 కోట్లు అవసరమని ప్రతిపాదించారు. విమానాశ్రయం ప్రారంభానికి సిద్ధమవుతున్నందున తొలిదశలోనే కొమ్మాది-భోగాపురం మధ్య కారిడార్‌కు కేంద్రం ఆమోదం కోసం యత్నిస్తున్నారు. ఈ ప్రతిపాదన కేంద్రం నుంచి కూడా వచ్చినట్లు తెలుస్తోంది.

**విజయవాడలో దుర్గగుడి వరకు కారిడార్ల విస్తరణ**

విజయవాడ మెట్రో ప్రాజెక్టుకు రెండు ప్రధాన ఎలివేటెడ్ కారిడార్లను దుర్గగుడి వరకు విస్తరించే విషయాన్ని కేంద్రం పరిశీలిస్తోంది. ఇందుకు అధికారులు ప్రాథమికంగా అధ్యయనం చేసి కేంద్రానికి నివేదిక పంపారు. పీఎన్‌బీఎస్ నుంచి గన్నవరం, పెనమలూరు వరకు వేర్వేరుగా రెండు కారిడార్లు మొదట ప్రతిపాదించారు. దుర్గగుడి వరకు వాటిని విస్తరించి బస్టాండ్ మీదుగా వెళ్లేలా మార్పులు చేస్తే బాగుంటుందన్న కేంద్ర నిపుణుల సూచనలపై అధికారులు ఇటీవల పరిశీలించారు. దుర్గగుడి ముందు రోడ్డులో తగినంత ఖాళీ స్థలం లేదని, ప్రైవేటు స్థలాల సేకరణ చాలా వ్యయంతో కూడుకున్నదన్న విషయాన్ని కేంద్రానికి నివేదించారని తెలుస్తోంది.

రెండోదశలో బస్టాండ్ నుంచి రాజధాని అమరావతి వరకు కారిడార్ ప్రతిపాదించారు. ఇందుకోసం రూ.14,121 కోట్లు అవసరమని అంచనా వేశారు. రాజధాని పనులు శరవేగంగా జరుగుతున్నందున.. ఈ కారిడార్ కూడా తొలిదశలోనే చేపట్టేందుకు అనుమతించే విషయాన్ని పరిశీలించాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరబోతోంది.

## అమెరికాతో బంగ్లాదేశ్ వాణిజ్య ఒప్పందం

-మొదటిపేజీ తరువాయి

వాణిజ్య ప్రతినిధి జెమీసన్ గ్రీర్, బంగ్లాదేశ్ వాణిజ్య ప్రతినిధి షేక్ బషీరుద్దీన్‌లు వాషింగ్టన్‌లో ఈ వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేశారని శ్వేతసౌధం సోమవారం ధ్రువీకరించింది. ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడంలో ఇది ఓ గొప్ప ముందడుగని అమెరికా వాణిజ్య ప్రతినిధి కార్యాలయం పేర్కొంది. దుస్తుల తయారీకి అమెరికా నుంచి దిగుమతయ్యే కాటన్, ఫైబర్‌లను ఉపయోగించేందుకు తాము అంగీకరించినట్లు బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేత మహమ్మద్ యూనస్ సామాజిక మాధ్యమాల్లో వెల్లడించారు. ఇలా తయారుచేసి ఎగుమతి చేసే దుస్తులకు అమెరికా మార్కెట్‌లో సుంకాలు ఉండబోవని పేర్కొన్నారు. గతంలో బంగ్లాదేశ్‌పై ట్రంప్ 37 శాతం టారిఫ్‌లు విధించగా.. తర్వాత దానిని 20 శాతానికి పరిమితం చేశారు. వాణిజ్య ఒప్పందంతో మరొక శాతం తగ్గించారు. 18 శాతం సుంకాలకు అంగీకరిస్తూ అమెరికాతో భారత్ ఇటీవల వాణిజ్య ఒప్పందం ఖరారు చేసుకుంది. దీంతో వస్త్ర పరిశ్రమ ఆధారిత ఆర్థిక వ్యవస్థ అయిన బంగ్లాదేశ్.. భారత్ కంటే తక్కువ సుంకాలతో అమెరికాతో ఒప్పందం కుదుర్చుకునేందుకు యత్నించింది. అమెరికా పారిశ్రామిక, వ్యవసాయ ఉత్పత్తులు, రసాయనాలు, వైద్య పరికరాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, ఇంధన ఉత్పత్తులకు మార్కెట్‌ను తెరిచేందుకు ఢాకా అంగీకరించింది.

# 17న భారత్‌కు ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్

-మొదటిపేజీ తరువాయి

మోదీతో కలిసి 'ఇండియా-ఫ్రాన్స్ ఇయర్ ఆఫ్ ఇన్నోవేషన్'ను ప్రారంభిస్తారు. ఇద్దరు నేతలు ముంబయిలో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశం ఉంది. "హొరైజన్- 2047 మార్గసూచీలో పేర్కొన్న అంశాలపై మోదీ, మెక్రాన్ సమాలోచనలు జరుపుతారు" అని భారత విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొంది. హొరైజన్ మార్గసూచీని 2023లో మోదీ, మెక్రాన్‌ల మధ్య జరిగిన చర్చల సమయంలో ఆవిష్కరించారు. 19న దిల్లీలో జరిగే 'ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'లో మెక్రాన్ పాల్గొంటారు. భారత్‌కు 114 రఫేల్ యుద్ధవిమానాల సరఫరాకు మెక్రాన్ పర్యటన సమయంలోనే ఒప్పందం కుదిరే అవకాశం ఉంది. ఈ కాంట్రాక్టు విలువ రూ.3.25 లక్షల కోట్లు. ఇది ఖరారైతే దేశ చరిత్రలో అతిపెద్ద రక్షణ ఒప్పందంగా నిలవనుంది.

## దేశ ప్రయోజనాలను మోదీ తాకట్టు పెట్టారు

-మొదటిపేజీ తరువాయి

'వాణిజ్య ఒప్పందం విషయంలో మోదీ ప్రభుత్వం దేశ వ్యూహాత్మక ప్రయోజనాలను పణంగా పెట్టింది. మధ్యంతర వాణిజ్య ఒప్పందంలోని నిజాలు ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. 25 శాతం అదనపు సుంకాలు తగ్గించేందుకు రష్యా నుంచి ఇంధనం కొనుగోలు ఆపడానికి భారత్ అంగీకరించినట్లు శ్వేతసౌధం ప్రకటన స్పష్టం చేస్తోంది. చరిత్రలో తొలిసారిగా భారత వ్యవసాయ మార్కెట్‌లో విదేశీ ఉత్పత్తులకూ కేంద్రం ద్వారాలు తెరిచింది. ఇది దేశ రైతులను మోసం చేయడమే. మోదీ నిర్ణయంతో ఇక్కడి పాడి రైతులు నష్టపోతారు. జౌళి రంగం దెబ్బతింటుంది. వాణిజ్య ఒప్పందం విషయంలో మోదీ ప్రభుత్వం సాధించిన విజయం ఇదేనా' అని ఖర్గే దుయ్యబట్టారు.

## లేబర్ కోడ్స్ రద్దు పై దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

- సిఐటియు మండల కన్వీనర్ గడ్డం రమణారావు....





**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** ఈనెల ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ గడ్డం రమణారావు పిలుపునిచ్చారు, గత 100 సంవత్సరాలుగా భారత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాల రద్దు చేసి కార్మికులకు నష్టం చేస్తూ యజమాలకు,పెట్టుబడిదారులకు లాభం చేసే విధంగా నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చిందని, వీటి మూలంగా సమ్మె హక్కు నిర్వీర్యం కావడం,పనిగంటలు 12 గంటలకు పెరగడం, వేతనాలు పెంపు కార్మిక సంక్షేమం లేకుండా పోతుందని కార్మికులపై ఆర్థిక భారం అభద్రత అవుతుందని అన్నారు అందుకు కార్మికులను యజమానియాలకు, బానిసలుగా వచ్చే ప్రమాదకరమైన లేబర్ కోడ్లను రద్దుచేసి 29 కార్మిక చట్టాలను పునర్ధించాలని డిమాండ్ చేశారు కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె చేయాలని పిలుపునిచ్చారు అందులో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మరియు మండల విద్యా శాఖ అధికారులకు మధ్యాహ్నం భోజన కార్మికులు ఒకరోజు సమ్మె నోటీసు ఇచ్చారు,మధ్యాహ్న భోజన కార్మికులుతో మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం నిర్వహణను స్వచ్ఛంద సంస్థకు ఇచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, కేంద్ర స్కీములకు బడ్జెట్ తగ్గించొద్దు స్కీన్ వర్కను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలి, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలి, అవసరమైన గ్యాస్ ను అన్ని పాఠశాలకు ఉచితంగా సరఫరా చేయాలి, గుర్తింపు కార్డులు ప్రభుత్వం ఇవ్వాలి, ప్రొసీడింగ్ ఆర్డర్ ఇవ్వాలి, అక్రమ తొలగింపులు అరికట్టాలి, రాజకీయ వేధింపుల ఆపాలి, వంట షెడ్లు, వంట పాత్రలు, మౌలిక సదుపాయాలు కల్పించాలి, కాటన్ బట్టలు యూనిఫామ్ ను ఇవ్వాలి, సామాజిక భద్రత కల్పించాలి, ప్రమాద బీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని, అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో తలారి రాణి, తలారి యశోద తదితరులు పాల్గొన్నారు

## ఏన్కూరు ప్రధాన రహదారిపై ఎండిన చెట్లు..

- ప్రమాద భయం వ్యక్తం చేస్తున్న వాహనదారులు
- ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యంపై వాహనదారుల ఆందోళన





**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహ ఏన్కూరు ఫిబ్రవరి 10 2026:** ఖమ్మం నుండి ఏన్కూరు మీదుగా కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు వైపు వెళ్లే ప్రధాన రహదారిపై ఎండిపోయిన చెట్లు వాహనదారులకు ప్రాణహానిగా మారుతున్నాయి. రహదారి పక్కనే ఉన్న పలు చెట్లు పూర్తిగా ఎండిపోవడంతో వాటి కొమ్మలు ఎప్పుడు విరిగి పడతాయోననే భయంతో ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఈ రహదారి ఖమ్మం జిల్లాలో ముఖ్యమైన మార్గంగా నిలుస్తోంది. రోజూ వందలాది మంది ప్రయాణికులు, బస్సులు, లారీలు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఈ మార్గం గుండా రాకపోకలు సాగిస్తుంటాయి. ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనాలు వేగంగా ప్రయాణించే సమయంలో చెట్ల కొమ్మలు విరిగి పడితే పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

చాలా కాలంగా చెట్లు ఎండిపోయి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇటీవల గాలులు, వర్షాలు పడుతున్న నేపథ్యంలో ఎండిన చెట్ల కొమ్మలు విరిగే ప్రమాదం మరింత పెరిగిందని వాహనదారులు చెబుతున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో చిన్నచిన్న కొమ్మలు రహదారిపై పడిన సంఘటనలు చోటుచేసుకున్నాయని స్థానికులు పేర్కొంటున్నారు.

ఈ రహదారి ద్వారా పలు గ్రామాల ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు ప్రతిరోజూ ప్రయాణిస్తుంటారు. రహదారి పక్కనే ఉన్న ఎండిన చెట్లు ఎప్పుడైనా కూలిపోయే పరిస్థితిలో ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలం లేదా గాలి బలంగా వీచే సమయంలో ప్రమాదం జరిగే అవకాశాలు అధికంగా ఉంటాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పెద్ద ప్రమాదం జరగకముందే రోడ్లు మరియు భవనాల శాఖ (ఆర్ అండ్ బి) అధికారులు స్పందించి రహదారి పక్కన ఉన్న ఎండిన చెట్లను తొలగించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు. ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే చర్యలు తీసుకుని ప్రమాదాలను నివారించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

అధికారులు సమయానికి స్పందించి తగిన చర్యలు చేపట్టకపోతే భవిష్యత్తులో ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని రహదారి భద్రతపై దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 10,** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మంగళవారం పరిశీలించారు. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని సింగరేణి పాఠశాల ఆవరణలో, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా, ఎన్నికల సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలు సజావుగా, ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు తదితర ఎన్నికల సామగ్రి క్రమబద్ధంగా అందేలా చూడాలని ఆదేశించారు. ప్రతి బ్యాలెట్ బండిల్‌పై సీల్, అధికారుల సంతకాలు తప్పనిసరిగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన కౌంటర్లు, ఎన్నికల సామగ్రి సరఫరా వ్యవస్థ, రిసెప్షన్ రూమ్ కార్యకలాపాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే, సిబ్బందికి తాగునీటి వసతి, వైద్య శిబిరం, అల్పాహారం, భోజన వసతి, షామియానాలు తదితర అన్ని మౌలిక సదుపాయాలు పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

ఎలాంటి లోటుపాట్లు లేదా గందరగోళానికి తావులు లేకుండా, చెక్‌లిస్టు ఆధారంగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని సామగ్రి అందిందా లేదా జాగ్రత్తగా పరిశీలించాలని కలెక్టర్ హెచ్చరించారు. సిబ్బంది నిర్దేశిత పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరేలా పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులకు అప్పగించారు. అలాగే, పోలింగ్ సామగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్లను తరలించే సమయంలో సాయుధ పోలీసు బందోబస్తు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన సందర్భంలో వెంటనే కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడాని కి అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్పష్టం చేశారు.

ఈ పరిశీలనలో సంబంధిత ఎన్నికల అధికారులు, రెవెన్యూ, పోలీస్ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కావాలి.

**12వ తేదీ సమ్మెలో పాల్గొనాలని కోరుతూ మణుగూరులో జేఏసీ విస్తృత ప్రచారం...**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 10,** ఈనెల 12వ తేదీ జరుప తలపెట్టిన సార్వత్రిక సమ్మె కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగించే విధంగా సమ్మెను విజయవంతం చేయాలని మణుగూరు ఏరియా ప్రజల కోసం కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కార్మికులకు పిలుపునిచ్చారూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబరు కోడులను రద్దు చేయాలని విద్యుత్తు సవరణ చట్టం, 2025 విబిజి రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసి లో 100% విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేస్తూ కార్మిక, ప్రజా, రైతు ,వ్యతిరేక విధానాలను వెనక్కు తీసుకోవాలని కోరుతూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని అఖిలపక్ష కార్మిక సంఘాల జేఏసీ నాయకులు కోరారు

మంగళవారం కొండాపురం సి ఎస్ పి, కే పి యూ జి, జీఎం ఆఫీస్ లలో జరిగిన గేట్ మీటింగ్ లలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు, కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికులను నిరాయుధలను చేసి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేటర్లకు అనుగుణంగా మార్పులు తీసుకొచ్చారని అన్నారు. విరోచితంగా పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను ప్రవేశ పెట్టమన్నదని వారు ఆరోపించారు

కావున కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలని కార్మిక వర్గానికి నేతలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు వై రాంగోపాల్, ఆవుల నాగరాజు,ఐ ఎన్ టి యు సి నాయకులు వి కృష్ణంరాజు, షేక్ అబ్దుల్ రవూఫ్,సిఐటియు నాయకులు వి వెంకటరత్నం, నరేష్, టీబీజీకేఎస్ నాయకులు నాగెల్లి వెంకట్, మస్తాన్,ఐ ఎఫ్ టి యు నాయకులు ఏ చంద్రం, మంగీలాల్, సింగరేణి కార్మికులు, కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విధులకు హాజరుకండి - లక్ష్యసాధనలో సహకరించండి.

జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),ఫిబ్రవరి 10,** కొత్తగూడెం ఏరియాలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమములో పిబ్రవరి 12 న తలపెట్టిన ఒక రోజు దేశ వ్యాప్త సమ్మెకు సంబందించి నిర్వహించిన సమీక్షలో బాగంగా కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి కాంట్రాక్ట్ ఉద్యోగులకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సమ్మెలో పాల్గొనవద్దని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కొన్ని జాతీయ కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో ఫిబ్రవరి 12వ తేదీన దేశవ్యాప్త సమ్మె కు పిలుపునిస్తూ, అందులో భాగంగా మన సింగరేణిలో కూడా ఒకరోజు సమ్మెకు పిలుపినిచ్చిన నేపధ్యములో గమనించవలసిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు మాత్రమే సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలనవి కూడా కావు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు ఏమైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు. అటువంటప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదు. కాబట్టి ఆలోచించండి. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనకబడి ఉన్నాము. ఈ ఫిబ్రవరి, మార్చి నెలలు ఈ ఆర్థిక సంవత్సరం చివరి దశ నెలలు, ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను చేరుకొనుటకు ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అప్పుడే నిర్దేశించిన లక్ష్యాలను చేరుకుంటామని అన్నారు. వర్షకాలంలో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్ లలో బొగ్గు ఉత్పత్తికి అంతరాయం కలిగిన విషయం మీకు తెలిసిందే. ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పడుతుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి బొగ్గు అవసరం కాబట్టి మన ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో కృషి చేస్తూ ఒకరోజు సమ్మెలో పాల్గొనకుండా విధులకు హాజరు కావాలని తెలియజేసారు.

## మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయండి.

**మర్మం వరలక్ష్మీ దేవి,ఏటిఏ రాష్ట్ర మహిళా కార్యదర్శి.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఫిబ్రవరి 10,** భద్రాచలం ,రాజుపేట కాలనీ నందు ఏ టి ఏ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తోలెం సుజాత అధ్యక్షతన ఏర్పాటైన సమావేశంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి మర్మం వరలక్ష్మీదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ .. ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ మహిళా విభాగం ఆధ్వర్యంలో మార్చి 8న , భద్రాచలం గిరిజన అభ్యుదయ భవనం నందు నిర్వహించే మహిళా దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మహిళాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని,స్త్రీ అభివృద్ధే దేశ అభివృద్ధిగా నేడు సమాజం ఉందన్ని, ప్రతి రంగంలో పురుషులతో సమానంగా భాగస్వామ్యం ఉండాలని, మహిళలకు ప్రత్యేక



రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సోడి శ్రీదేవి, పూసం హిందులత, తెల్లం పుష్పవతి , పాయం ఐపార్వతి, సోయం రామలక్ష్మి, ఎట్టి సీతారామమ్మ,సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నాగులవంచలో రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రజలకు ఆరోగ్య సేవలు.....



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** చింతకాని:నాగులవంచ గ్రామంలో ప్రజలకు ఉచిత ఆరోగ్య సేవలు అందించేందుకు ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో, జంగాల రాజేశ్వరరావు ఫౌండేషన్ సహకారంతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం ఉచిత మెడికల్ హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని, ఇటువంటి సేవా కార్యక్రమాలకు పంచాయతీ తరఫున ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని తెలిపారు. సాయిరాం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఖమ్మం వైద్యులు రోగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేశారు. ఈ శిబిరంలో డా. ప్రియాంకతో పాటు వైద్య సిబ్బంది, రెడ్ క్రాస్ సంస్థ అధ్యక్షులు వెలిగేటి చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శి గుడిమల్ల సూర్యప్రకాశరావు, సభ్యులు సాధినేని జనార్దన్ రావు, గోవర్ధన్ రావు, జల్లా వెంకటేశ్వర్లు, గజేంద్రుల నాగేశ్వరరావు, మూలగుండ్ల శ్రీహరి, ఉప్పలయ్య, సాయి, మాజీ ఎంపిటిసి కంభం సరోజినీ, విశ్రాంత ఉపాధ్యాయులు అంబటి శాంతయ్య, గ్రామ పెద్దలు ఆలస్యం నారాయణ, మద్దినేని వెంకటేశ్వర్లు, కోలేటి చిన్న బ్రహ్మయ్య, కాముని కోటయ్య, సిరిసాని రమణ ప్రసాద్ (బాబు) తదితరులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే పై చర్యలు తీసుకోవాలి

**షాద్ నగర్ జోన్ డిసిపి శిరీష కు బిఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు**

**సి కే న్యూస్ షాద్ నగర్:ఫిబ్రవరి 10:** స్థానిక సంస్థల ఎన్నికల ముగింపు దశలో షాద్ నగర్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కె.శంకరయ్య షాద్ నగర్ బీఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలు రెచ్చగొట్టే వ్యాఖ్యలపై బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజ్యలక్ష్మి, పద్మజ, విజయమ్మ షాద్ నగర్ డిసిపి శిరీష కు ఫిర్యాదు చేశారు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పై బహిరంగ సభలో వ్యక్తిగతంగా అవమానించడం అనుచిత పదజాలంతో దూషించడం ప్రజల్లో ద్వేషాని రెచ్చగొట్టడం శాంతి భద్రతలకు భంగ కలిగించే విధంగా మాట్లాడాడని ప్రజాప్రతినిధిగా ఉండి చట్టాన్ని రాజ్యాంగాన్ని ఎన్నికల నియమా నిబంధనలను గౌరవించాల్సిన ఎమ్మెల్యేని మోడల్ కోడ్ ఆఫ్ కండక్టు ను ఉల్లంఘిస్తూ ప్రసంగించారని దీనిపై అతడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, కేశంపేట మాజీ వైస్ ఎంపీపీ సురేందర్ తదితరులు ఉన్నారు.






# జిల్లాలో ఫిబ్రవరి 20 వరకు సీసీఐ పత్తి కొనుగోళ్లు.

**జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్.**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్), ఫిబ్రవరి 10,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పత్తి రైతులందరూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. 202526 సీజన్‌కు సంబంధించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా జిల్లాలో పత్తి కొనుగోళ్లు కొనసాగుతున్నట్లు తెలిపారు.

జిల్లాలో సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోళ్లు ఈ నెల 20-02-2026 వరకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత గల రైతులు తమ పత్తిని సమీపంలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని కోరారు.

సీసీఐ ద్వారా ఇప్పటికే కొనుగోలు చేసిన పత్తికి సంబంధించి రైతుల ఖాతాల్లో చెల్లింపులు జమ కావడంలో కొంత ఆలస్యం జరిగిన విషయం తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. ఈ చెల్లింపులు త్వరితగతిన రైతుల ఖాతాల్లో జమ అయ్యేలా సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

తేదీ 21-02-2026 నుండి జిల్లాలో సీసీఐ పత్తి కొనుగోళ్లు నిలిపివేయబడతాయని తెలిపారు. కావున మిగిలిన కాలవ్యవధిని రైతులు సద్వినియోగం చేసుకొని తమ పత్తిని



ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాశీనాథ్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు

**కలిసి తెలిపిన కేశంపేట మాజీ జెడ్పీటీసి విశాల శ్రావణ్ రెడ్డి**



**సి కె న్యూస్ షాద్ నగర్:ఫిబ్రవరి 10:**షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాండ్ర కాశీనాథ్ రెడ్డి గారి జన్మదినోత్సవం సందర్భంగా హైదరాబాదులోని వారి స్వగృహంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కేశంపేట్ మాజీ జెడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి దంపతులు..

## మురికి నీటిలో మునుగుతున్న, వరి పైరులు



**ఫిబ్రవరి 10 ( సీ కే న్యూస్) చేగుంట/**
చేగుంట మండలం, గ్రామ శివారులోని కుమ్మరికుంట మురుగునీరు పొలాల్లోకి చేరుతుండటంతో పంటలు పూర్తిగా దెబ్బతింటున్నాయని చేగుంట రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్టేషన్ రోడ్డు పైభాగం నుండి మరియు చుట్టుపక్కల ఇళ్ల నుండి వచ్చే మురికినీరు కుమ్మరికుంటలోకి చేరుతోంది. అయితే కుంటలో కొంత భాగం మట్టితో నిండటం, మరికొందరు కుంట కట్టను త్రవ్వడం వల్ల ఆ మురికినీరు నేరుగా వ్యవసాయ పొలాల్లోకి వస్తోంది. దీనివల్ల వేసిన పంటలు కుళ్లిపోయి తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు అయిత నాగరాజు (తండ్రి: శంకరయ్య), మాదాసు వెంకట్ గౌడ్ (తండ్రి: శివలింగం గౌడ్) మరియు ఇతర రైతులు వాపోతున్నారు.

తమ సమస్యను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం వారు చేగుంట గ్రామ పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేశారు. మురుగునీటిని పాత మోరీలోకి మళ్లించేలా చర్యలు తీసుకోవాలని లేదా నూతన మోరీని నిర్మించి తమకు న్యాయం చేయాలని వారు అధికారులను కోరారు.

## ఉద్యమకారులు మాజీ నక్సలైట్ ప్రస్తుతం వ్యవసాయమే ప్రధాన వృత్తిగా కొనసాగిస్తున్న -కునుపురి శంకర్.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఫిబ్రవరి 10.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని దాసిరెడ్డిగూడెం గ్రామంలో కునపురి శంకర్ ఆయన మాజీ నక్సలైట్ ప్రజాసేవలో ఉద్యమం లో అనేక సేవా కార్యక్రమంలో నిర్వహించిన వ్యక్తి.

ఇప్పుడు ప్రస్తుతానికి 25 ఎకరాలు వ్యవసాయం చేసుకుంటూ జీవనోపాధి కొనసాగిస్తూ ఆయన మీడియాతో మాట్లాడుతూ చదువుకున్న వాళ్ళు ఆకాశం ఉన్న వాళ్ళు ఉద్యోగం చేసుకుంటూ బిజినెస్ చేసుకునే అవకాశం ఉంటే చేసుకోవాలని ఎలాంటి అవకాశం లేని వాళ్ళు వ్యవసాయంపై ఆధారపడి ఉండేవాళ్లు కు వ్యవసాయం పైన సరైన అవగాహనతో పాటిస్తూ వ్యవసాయం చేసుకుంటే లాభసాటిగా ఉంటుందని

ప్రస్తుతం 25 ఎకరాలు వ్యవసాయం చేస్తున్నాను నేను పక్క రాష్ట్రం వాళ్లు యూపీ వాళ్లు కూలికి వచ్చి సరైన సస్యరక్షణ రీతిలో వ్యవసాయ పద్ధతిలో నాటు వేయించినాను. నాటు వేసేటప్పుడు లైను చూసుకుంటూ నాటు వేసినారు.

ఈ విధంగా వేయడం వలన పిచికారి మందులు వేయడం చాలా సులభంగా ఉంటుంది గాలి సూర్యరశ్మి మొక్కలకు సునాయాసంగా లభ్యమవుతుంది దీని వలన అధిక దిగుబడి ఒక ఎకరానికి 2000 అధిక లాభం వస్తుంది అని ఆయన మీడియా ద్వారా తెలిపినారు.

## స్పర్శ్ కుష్ఠు వ్యాధి అవగాహన పక్షోత్సవ కార్యక్రమం



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ లక్ష్మీదేవి పల్లి ప్రతినిధి, ( సాయి కౌశిక్), ఫిబ్రవరి 10,**స్పర్శ్ కుష్ఠు వ్యాధి అవగాహన పక్షోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారం రాథోడ్ లక్ష్మీదేవిపల్లి మండలం, యేదురుగడ్డలోని హేమచంద్రాపురం కుష్ఠు కాలనీని సందర్శించారు. ఈ సందర్భంగా గాంధీజీ ఫోటో ముందు పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుష్ఠు వ్యాధి వల్ల కలిగే వికలాంగతలను నివారించే విధానం, కుష్ఠు రోగుల ఆరోగ్య సంరక్షణ, వ్యాధి సోకే కారణాలు ప్రభుత్వం అందిస్తున్న కుష్ఠు వ్యాధి సేవల గురించి వారికి అవగాహన కల్పించారు. కుష్ఠు రోగులకు సెల్ఫ్ కేర్ కిట్లు, ఎంసిర్ చెప్పులు పండ్లు పంపిణీ చేశారు. మంగళ వారం స్పర్శ్ కుష్ఠు వ్యాధి అవగాహన పక్షోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారం రాథోడ్ యేదురుగడ్డ ఎస్టీ వినస్ హై స్కూల్‌ను సందర్శించారు. అలాగే సమతుల ఆహారం వ్యక్తిగత పరిశుభ్రత, ఈట్ రైట్ & డ్రింక్ రైట్,సరైన చేతులు కడుక్కోవడం (సుమన్ కె విధానం) గురించి వివరించారు. రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించాలని, అవి ఆరోగ్యానికి హానికరం కావచ్చని సూచించారు.జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవం (నేషనల్ దీఓర్మింగ్ డే గురించి కూడా అవగాహన కల్పించి, కృమినాశక మాత్రలు తీసుకోవడం పిల్లల ఆరోగ్యాని కి అవసరమని తెలిపారు. ప్రభుత్వం సంవత్సరానికి రెండుసార్లు అల్బెండాజోల్ మాత్రలు పంపిణీ చేస్తోందని, ప్రతి పిల్లవాడు తప్పనిసరిగా వినియోగించుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో డా. తుకారం రాథోడ్ డి ఎం & హెచ్ ఓ, డా. పుల్లారెడ్డి పి , డా. తేజశ్రీ ), డా. స్వప్న , రేగల్ల), మోహన్, భద్రు ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. స్పర్శ్ కుష్ఠు వ్యాధి అవగాహన పక్షోత్సవ కార్యక్రమం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారం రాథోడ్ లక్ష్మీదేవిపల్లి మండలం, యేదురుగడ్డలోని హేమచంద్రాపురం కుష్ఠు కాలనీని సందర్శించారు.

ఈ సందర్భంగా గాంధీజీ ఫోటో ముందు పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుష్ఠు వ్యాధి వల్ల కలిగే వికలాంగతలను నివారించే విధానాలు, కుష్ఠు రోగుల ఆరోగ్య సంరక్షణ, వ్యాధి సోకే కారణాలు మరియు ప్రభుత్వం అందిస్తున్న కుష్ఠు వ్యాధి సేవల గురించి వివరించారు. కుష్ఠు రోగులకు సెల్ఫ్ కేర్ కిట్లు, చెప్పులు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ ఆఫీసర్ (కుష్ఠు) డా. బి. పుల్లా రెడ్డి, డా. తేజశ్రీ, మెడికల్ ఆఫీసర్ రేగళ్ల డా. స్వప్న, డీపీఎంవో మోహన్, జి. భద్రు ఆరోగ్య సిబ్బంది, కుష్ఠు రోగులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మిత్రపక్షల అభ్యర్థులను గెలిపించండి



**తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గులాబీ సైనికులు పిలుపు**

**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.** నేడు 11న మధిర మున్సిపాలిటీ ఎన్నికలు జరుగుతున్న శుభ దారుణంలో మధిర నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే బి ఆర్ ఎస్,సిపిఎం, సీపిఐ, మిత్రపక్షల అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించవలసిందిగా మధిర నియోజవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గోగుల నరసింహారావు, బండి రామారావు, తిర్లాపురం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య

- ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసుల దర్యాప్తు
- కుటుంబ పరిస్థితులపై ఆరా తీస్తున్న అధికారులు



**సీకే న్యూస్ ప్రతినిధి ఇస్లావత్ నరసింహా ఏన్కూరు ఫిబ్రవరి 10 2026:** ఏన్కూరు మండలంలో విషాద ఘటన చోటుచేసుకుంది. మండలంలోని ఏన్కూరు గ్రామం జంగాల కాలనీకి చెందిన ఎస్. రాజశేఖర్ (45) మంగళవారం ఉదయం తన నివాసంలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సంధ్య తెలిపారు. కుటుంబ సభ్యులు గమనించగా రాజశేఖర్ అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాజశేఖర్‌కు భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి ఆధారంగా ఉన్న రాజశేఖర్ ఆకస్మిక మరణంతో కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో కూడా ఈ ఘటన కలకలం రేపింది. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియరాలేదని, కుటుంబ సభ్యులను విచారించి పూర్తి వివరాలు తెలుసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు.

మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై సంధ్య వెల్లడించారు. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నారు.

## బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ

- ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి.
- ఎస్పీ రోహిత్ రాజు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),ఫిబ్రవరి 10,**జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు, అశ్వారావుపేట మున్సిపాలిటీలకు బుధవారం జరగనున్న పోలింగ్ నేపథ్యంలో పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.ఇందులో భాగంగా పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కళాశాల నందు ఏర్పాటు చేసిన బ్యాలెట్ బాక్సుల పంపిణీ కేంద్రాలను జిల్లా ఎస్పీ పరిశీలించారు.అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలింగ్ కేంద్రాల వద్ద 1200 మందితో భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.పోలింగ్ కేంద్రాల పరిసరాలలో నిరంతర నిఘా కొరకు ప్రత్యేక బృందాలను నియమించడం జరిగిందన్నారు.ఓట్ల లెక్కింపు కేంద్రమైన పాల్వంచ అనుబోస్ కళాశాల పరిసర ప్రాంతాలను డాగ్స్ స్క్వాడ్,బాంబుస్క్వాడ్ తో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు.నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని అన్నారు.ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

## నీరుపేదల కల నెరవేరుస్తున్న, ఇందిరమ్మ ఇండ్లు,

- లబ్ధిదారుల సంతోషం
- ఇళ్లను పరిశీలించిన, ఏఈ రియాజ్



**ఫిబ్రవరి 10 (సీ కే న్యూస్) చేగుంట /** చేగుంట మండలం పోలంపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను ఏఈ పరిశీలించాలి, చేగుంట మండలం పొలంపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ లబ్ధిదారులతో ఏఈ రియాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ నీరుపేద పేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారు, లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం చేపట్టారు, నాలుగు విడతలుగా, ప్రభుత్వం నేరుగా లబ్ధిదారులకు అకౌంట్ లోకి వేయడం జరుగుతుంది, కాబట్టి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు, పోలంపల్లి గ్రామంలో మొదటి విడుతలో 15 ఇండ్లు మంజూరు కాగా, ఇండ్ల నిర్మాణంలో బెసుమిట్ బిల్లులు, 15 గాను, స్లాబ్ లెవెల్ బిల్లులు 10 గాను, స్లాబ్ అయిన తరువాత బిల్లులు,05 చెల్లించాము, చేగుంట మండలంలోనే పొలంపల్లి గ్రామం, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో, మొదటి స్థానంలో నిర్మాణం చేపట్టడం జరుగుతుంది, అధికారులు త్వరగా ఇల్లు నిర్మాణం చేసుకొని గృహంలోనికి సంతోషంగా వెళ్లాలని వారు కోరారు, ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల ఏఈ ఎండి రియాజుద్దీన్, గ్రామ సెక్రెటరీ, శ్రీనివాస్, ఇందిరమ్మ కమిటీ, మెంబర్ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు, కొండి మంజుల, కరే అమృత, కరే లావణ్య, ర్యాపాకుల శోభా,చింతకింది మాధవి, మణికంత, యాదగిరి,శేఖర్,వెంకట్, ఎల్లగౌడ్, గరిగే స్వామి, పాల్గొన్నారు,

# యం పి ఓ కు సమ్మె నోటీస్ అందజేత.



**సి కే న్యూస్ చింతకాని ప్రతినిధి.**చింతకాని:- ఈ నెల 12న జరగనున్న దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మెకు సంబంధించి చింతకాని యంపిఓ మహ్మద్ పర్వీన్ కైసర్ కు మండల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఎబఎఱ) ఆధ్వర్యంలో సమ్మె నోటీసు అందజేశారు..ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు అమర్లపూడి అప్పారావు మాట్లాడుతూ..ఇట్టి సార్వత్రిక సమ్మెలో గ్రామ పంచాయతీ వర్కర్స్ కూడా పాల్గొంటున్నారని ఆయన తెలిపారు..ఈ సమ్మెలో గ్రామ పంచాయతీ కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు...అదే విధంగా మండల వ్యాపితంగా అన్ని గ్రామ పంచాయతీ లలో సర్పంచ్,సెక్రెటరీలకు కూడా ఈ సమ్మె నోటీస్ అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల ప్రధాన కార్యదర్శి భహాటమ్ ఫణిరాజు, మండల నాయకులు పోలూరి తేజ, చెరుకుపల్లి కొండలరావు,వనం రాంప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పటికీ ఫోన్ ట్యాపింగ్ జరుగుతోంది.. బాధ్యులపై ఉక్కుపాదం తప్పదు!

- ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారో ఆరా తీస్తున్నాం: మంత్రి పొంగులేటి సంచలన వ్యాఖ్యలు
- పుర పోరులో కాంగ్రెస్ ప్రభంజనం.. 80 శాతం పైగా స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయం



**సికె న్యూస్ ప్రతినిధి** ఖమ్మం : రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలోనే కాకుండా ప్రస్తుతం కూడా రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ కొనసాగుతోందని, దీనిపై ప్రభుత్వం అత్యంత సీరియస్‌గా ఉందని వెల్లడించారు. మంగళవారం ఖమ్మంలోని ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ట్యాపింగ్ కోసం ఎక్కడెక్కడ ఎక్విప్‌మెంట్ (పరికరాలు) అమర్చారో ప్రభుత్వం ఇప్పటికే ఆరా తీస్తోందని, విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ప్రజాస్వామ్య స్వేచ్ఛకు భంగం కలిగిస్తే వదిలిపెట్టం

"ఫోన్ ట్యాపింగ్ జరిగిందని, జరుగుతోందని అనేక మంది గగ్గోలు పెడుతున్నారు.. ఇది అక్షరాలా నిజం. ఇప్పుడు కూడా కొందరు ఈ అక్రమాలకు పాల్పడుతున్నారు. దీనిపై ప్రభుత్వం ఎంక్వయిరీ చేస్తోంది. ఎవరు సూత్రధారులు? ఎక్కడెక్కడ పరికరాలు పెట్టారు? అనేది బయటకు తీస్తాం. చట్టం తన పని తాను చేసుకుపోతుంది" అని మంత్రి స్పష్టం చేశారు. ఉద్యోగులను ఓట్లు అడగడంలో తప్పేముందని, తన పార్టీ తరపున తాను అడిగానని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మున్సిపల్ ఎన్నికల్లో 80 శాతం పైగా సీట్లు కాంగ్రెస్ వే

రేపు (బుధవారం) జరగనున్న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ విజయం సాధించబోతోందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. "గడిచిన రెండేళ్లలో మేం చెప్పిన ప్రతి మాటను నిలబెట్టుకుని ప్రజలకు చేరువయ్యాం. అందుకే ఈ పుర ఎన్నికల్లో 80 శాతానికి పైగా స్థానాలను కాంగ్రెస్ కైవసం చేసుకోబోతోంది. ఇది జీర్ణించుకోలేకే ప్రతిపక్ష నాయకులు ఆక్రోశం వెళ్లగక్కుతున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ విసిరిన సవాళ్లను ప్రజలు తిప్పికొట్టారు.. అదే ఫలితం రేపు పునరావృతం కాబోతుంది" అని అన్నారు.

అభివృద్ధికి పెద్ద పీట...

గత ప్రభుత్వ తీరుపై పొంగులేటి తీవ్ర స్థాయిలో నిప్పులు చెరిగారు. "కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే నాటికి ధనిక తెలంగాణను రూ. 8.19 లక్షల కోట్ల అప్పుల్లో ముంచారు. నెలకు రూ. 6,300 కోట్లు కేవలం అప్పులకే కడుతూ కూడా సంక్షేమాన్ని ఆపలేదు. గత దొరల పాలనలో పేదలను విస్మరించారు. 62 వేల డబుల్ బెడ్ రూంలను మొండిగోడలుగా మిగిల్చారు. కానీ మేం 4.5 లక్షల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశాం. 'వరి వేస్తే ఉరి' అన్న కాలం పోయి, ఇప్పుడు వడ్లకు బోనస్ ఇస్తున్నాం. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నాం" అని వివరించారు. మాజీ మంత్రుల అసభ్య పదజాలానికి ప్రజలు ఓటు ద్వారానే తగిన గుణపాఠం చెబుతారని ఆయన పేర్కొన్నారు.

# ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**సి.కె న్యూస్ ఆత్మకూర్ యం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఆత్మకూరు మండల కేంద్రంలో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న గ్రామ ప్రజల కళ అయినా డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులు కేటాయించి పనులను వేగవంతంగా చేయిస్తున్న ఆలేరు అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.మొదటి విడతగా 1.కోటి 70లక్షలు,రెండో విడత 80 లక్షల (హై స్కూల్ వరకు సిసి రోడ్ నిర్మాణానికి ) నిధులు కేటాయించడం జరిగింది. అట్టి రోడ్డు నిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. మంగళవారం సిసి రోడ్ నిర్మాణ పనులను స్థానిక కాంగ్రెస్ నాయకులు పరిశీలించి ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ పట్టణ కాంగ్రెస్ పార్టీ పోతగాని మల్లేశం గౌడ్,వార్డు సభ్యులు బూడిద శేఖర్ కాంగ్రెస్ నాయకులు జన్నాయికోడె యుగంధర్, గుండెగాని ఐలయ్య దొంతరబోయిన భాస్కర్,,రంగస్వామి, నోముల యాదగిరి,రంగా శ్రీను, ఎలగందుల శ్రీనివాస్,తవిటి రాజు, కోరే మల్లేష్, మోలుగురీ సత్యనారాయణ తొండల అనిల్, యాస సుభాష్, గుండెగాని కిరణ్, లోడి మహేష్, యాస వెంకట్ రెడ్డి, కట్టే కోలా సి మ్మయ్య బాసా ని శంకర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం..!

- క్రీడాకారులకు ప్రోత్సాహం.. మైదానాల అభివృద్ధి పెద్దపీట
- ఉప్పల్ నియోజకవర్గంలో రూ.115.85 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి మంత్రి శ్రీధర్‌బాబు అభివృద్ధి పనులకు భూమి పూజలు



**సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:**రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేర్కొన్నారు.సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టుగా చెప్పారు. క్రీడలను అభివృద్ధి పరుస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నట్టుగా తెలిపారు.

ఉప్పల్ నియోజకవర్గంలో రూ.115.85 కోట్ల నిధులతో పలు అభివృద్ధి పనులకు మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ శ్రీలత, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు.ఉప్పల్ నియోజకవర్గంలో ఇప్పటికే రూ.వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులను చేపడుతున్నట్టుగా ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.ఉప్పల్ నల్ల చెరువును రూ.20 కోట్లతో అభివృద్ధి, సుందరీకరణ పనులను చేపట్టినట్లుగా చెప్పారు.ఇదేనియోజకవర్గంలో క్రీడా మైదానాల అభివృద్ధికి సుమారు రూ.30 కోట్లతో స్పోర్ట్స్ కాంప్లెక్స్ లను ఏర్పాటు చేస్తున్నట్టుగా.చెప్పారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి, స్వర్ణరాజు శివమణి, బొంతు శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు.ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు చేసిన శంకుస్థాపన వివరాలు కాప్రా డివిజన్ 1. రూ.5 కోట్లతో సాయి బాబా నగర్ (హిందూ, ముస్లిం, క్రిస్టియన్) సమాధి స్థలాలు, ఎల్లారెడ్డిగూడ సమాధి స్థలం, వంపుగూడ (హిందూ, ముస్లిం) సమాధి స్థలాలు, అమ్ముగూడ సమాధి స్థలం లలో మౌలిక పౌర సదుపాయాల కల్పన. 2. రూ.17.80 కోట్లతో గెలిలియో నగర్ లో క్రీడా మైదానం అభివృద్ధి, వల్వార్ నగర్ & కందిగూడ ఫుట్‌బాల్ గ్రౌండ్‌లు, వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, వర్షపు నీటి తరలింపు పైపులైన్ల పనులు. చర్లపల్లి డివిజన్ 3. రూ.3.75 కోట్లతో డీమార్ట్ రోడ్ మీదుగా పోచమ్మ ఆలయం వరకు, అక్కడి నుంచి కృష్ణారెడ్డి నగర్ ఆర్చ్ వరకు =జజ బాక్స్ డ్రెయిన్ నిర్మాణం. 4. రూ.2.85లక్షలతో సాయినగర్ ఆర్చ్ నుంచి ౧×ఖీ= కంపౌండ్ వాల్ & కృష్ణారెడ్డి నగర్ రోడ్ నెం.1, 2 వరకు =జజ బాక్స్ డ్రెయిన్ నిర్మాణం.5.రూ.3.13 కోట్లతో శ్రీ సాయి వెంకట్ ఎన్‌క్లేవ్, శివ సాయి నగర్, శ్రీనివాస ఎన్‌క్లేవ్, ఎచీ రెడ్డి నగర్, సుబోధయ కాలనీ, నాగార్జున నగర్, సోనియా గాంధీ నగర్, వైష్ణవి ఎన్‌క్లేవ్, సాయి కృష్ణ నగర్, ఇందిరా నగర్, నెహ్రూ నగర్ లలో సీసీ రోడ్ల నిర్మాణం. 6. రూ.1.26 కోట్లతో జీవీ= అపార్ట్‌మెంట్స్ నుంచి శివ సాయి గార్డెన్స్ వరకు 600 మిమీ వ్యాసం గల =జజ చీ3 పైపు డ్రెయిన్ నిర్మాణం. 7. రూ.5.50 కోట్లతో చిన్న చర్లపల్లి వార్డు నెం.03 లో హిందూ, ముస్లిం, క్రిస్టియన్ సమాధి స్థలాల మోడల్ గ్రేవ్‌యార్డ్ అభివృద్ధి. 8. రూ.2.87 కోట్లతో లోకమాత కాలనీ, విద్యా మారుతి కాలనీ, ×+ కాలనీ, శివ సాయి నగర్, అంబేద్కర్ నగర్, జ్యోతి నగర్, మధుసూదన్ రెడ్డి నగర్‌లలో సీసీ రోడ్ల నిర్మాణం. మీర్‌పేట్ ౧.దీ. కాలనీ డివిజన్ 9. రూ.9 కోట్లతో బండబావి వద్ద వన్-స్టాప్ (మల్టీఫర్పస్) ఇండోర్ & అవుట్‌డోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మాణం.ఉప్పల్ డివిజన్ 10. రూ.2 కోట్లతో ఉప్పల్‌లో గ్రానూ భవనం నిర్మాణం & ఫ్రీరా ఉప్పల్‌లో మరుగుదొడ్ల నిర్మాణం.11. రూ.8 లక్షతో ఉప్పల్ కూరగాయల మార్కెట్ వద్ద =ూ వాటర్ ప్లాంట్ ఏర్పాటు. 12. రూ.12.61 కోట్లతో ఉస్మానియా యూనివర్సిటీ నుంచి రామంతాపూర్ చెరువు వరకు వర్షపు నీటి కాలువ.13. రూ.22.38 కోట్లతో నాచారం హెచ్ఎంటీ నగర్ (పెద్ద చెరువు) నుంచి ఉప్పల్ నల్ల చెరువు వరకు సీవరేజ్ వాటర్ డ్రైన్ నిర్మాణం. 14. రూ.10.2 కోట్లతో ఉప్పల్లో వివిధ ప్రాంతాల్లో దెబ్బతిన్న జజ రోడ్ల మరమ్మత్తులు & బాక్స్ డ్రెయిన్ల నిర్మాణం.15. రూ.3.10 కోట్లతో ఉప్పల్ భగాయత్ ౧వీణూ లేఅవుట్‌లో సామాజిక మౌలిక సదుపాయాలు, ఖాళీ స్థలాల రక్షణకు కంపౌండ్ వాల్ నిర్మాణం. 16. రూ.6 కోట్లతో ఉప్పల్ లో పార్కుల అభివృద్ధి. కంపౌండ్ వాల్, పిల్లల ఆట పరికరాలు, ఓపెన్ జిమ్, వాచ్‌మన్ రూమ్, టాయిలెట్లు, నీటి సరఫరా, సుందరీకరణ, తదితర పనులు. 17. రూ.8.50 కోట్లతో ఉప్పల్ భగాయత్ ౧వీణూ లేఅవుట్‌లో స్పోర్ట్ కాంప్లెక్స్ హాల్ నిర్మాణం.ఈ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గం డివిజన్ అధ్యక్షులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు

# శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయానికి ఆర్థిక సహాయం అందజేసిన పోతిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**రహీంఖాన్ పేట గ్రామంలో నెలకొన్నటువంటి శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా హైమాస్ట్ లైట్ లు ఏర్పాటు చేయుటకు పోతిరెడ్డిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ 50,000 ఆర్థిక సహాయం అందజేశారు.....

ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బూరుగు వెంకటేశం గౌడ్, మాజీ సర్పంచ్ మల్లెల పర్వతాలు, గ్రామ పెద్దలు కొత్త మోహన్ రెడ్డి, సుధ గాని లింగయ్య గౌడ్, దుంప పరుశరాములు, బండారి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు

# కూరెళ్ళ లలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ గత రెండు వారాలుగా పోటీలో పాల్గొన్న విజేతలకు బహుమతులు అందించడం జరిగింది




**సి.కె న్యూస్ ఆత్మకూరు ఎం రిపోర్టర్ షేక్ అజీజ్:**ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ కూరెళ్ళ గ్రామంలో గత రెండు వారాల నుండి జరిగిన ఈ పోటీల్లో చివరికి ఆదివారం రోజున జరిగినటువంటి ఫైనల్ మ్యాచ్ లో కూరేళ్ల ఫ్రెండ్స్ యూత్ జట్టు విజయం సాధించడం జరిగినది రెండవ బహుమతి మోత్కూరు మ్యాక్ జట్టు మూడవ బహుమతి తుక్కపురం ఫ్రెండ్స్ జట్టు గెలుపు పొందాయి బహుమతి ప్రధానోత్సవం మరియు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగినది

ఈ కార్యక్రమంలో కూరెళ్ళ సర్పంచ్ గడ్డం ముత్తమ్మ ఉప సర్పంచ్ అనువంతుల రమేష్ వార్డు మెంబర్లు కందుల లక్ష్మమ్మ కడెం నాగమణి భాషబోయిన పాండు కన్నెబోయిన అంజయ్య భాషబోయిన లింగం వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ కొంపెల్లి స్వప్న నాగరాజు కోరుకోప్పల మహేష్ తుమ్మలగూడెం యాదయ్య దాతలు కూరెళ్ల మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ జిల్లా నాయకులు భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ బిజెపి జిల్లా కార్యదర్శి తడిసిన మల్లారెడ్డి బిఆర్ఎస్ జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్ హనుమంతుల తిరుమలేష్ కూరెళ్ళ లక్ష్మణ్ హనుమంతుల వెంకటేష్ కుమార్ బచ్చు రాధా కిషన్ అరిగే మహేష్ హనుమంతుల సురేష్ మోతే లక్ష్మరెడ్డి బిజెపి గ్రామ శాఖ అధ్యక్షుడు బోయిని మచ్చ గిరి నార్కట్పల్లి రవి గ్రౌండ్ దాతలు గంగని శ్రీనివాస్ బండ రాజు కంచె దాతలు బండ మహేష్ హనుమంతుల రమేష్ యాస మహేందర్ రెడ్డి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు భాషబోయిన సత్యనారాయణ మండల్ నాయకులు భాషబోయిన పాపయ్య బిఆర్ఎస్ జిల్లా నాయకులు మోతే యాదిరెడ్డి ఉప్పల నరసింహ సిపిఐ గ్రామ శాఖ నాయకులు భాషబోయిన జెన్నయ్య మండల కార్యదర్శి మారుపాక వెంకటేష్ సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం నాయకులు భాషబోయిన రాములు బిజెపి గ్రామ శాఖ నాయకులు కందుల సంతోష్ కడెం నవీన్ మేనేజ్మెంట్ కొమ్ము గణేష్ కొమ్ము నరేష్ జిట్టా నాగరాజు బెజ్జంకి శ్రీరామ్ మారుపాక లోకేష్ కత్తుల జలంధర్ సురిగల మహేష్ తుమ్మలగూడెం వెంకటేష్ తుమ్మలగూడెం గోపి సహాయదారులు ఉప్పల మచ్చ గిరి సుదగాని రమేష్ వేల్పుల శ్రీశైలం నిమ్మల రాజు మాటూరి కృష్ణ మరియు గ్రామ ప్రజలు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు

# పదవతరగతి, ఇంటర్మీడియెట్ లలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి.

**అనకాపల్లి, సి.కె న్యూస్ , ఫిబ్రవరి 10:** పదవతరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ తెలిపారు. మంగళవారం కలెక్టరు కార్యాలయం నుండి వసతి గృహాల అధికారులు, సంక్షేమ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, విద్యార్థుల పరీక్షల సన్నద్ధత పై సమీక్ష నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ మాట్లాడుతూ రానున్న 30 రోజులు ఈ విద్యా సంవత్సరంలో చాలా కీలకమని, విద్యార్థులు శతశాతం ఉత్తర్ణత సాధించుటకు రూపొందించిన వంద రోజుల ప్రణాళికను విజయవంతంగా అమలుచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. ఎక్కువ ఎ-గ్రేడ్ లు సాధించేలా కృషి చేయాలన్నారు. ముఖ్యంగా డి-గ్రేడ్ విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొందించిన 30 రోజుల ప్రత్యేక ప్రణాళిక ద్వారా వారిని చదివించి ఉత్తీర్ణులయ్యేలా కృషిచేయాలని తెలిపారు. చదువులో వెనుకబడిన సుమారు 300 రెగ్యులర్ విద్యార్థిని, విద్యార్థులను దగ్గరలో గల వసతిగృహాలకు పంపించడం జరిగిందని, వారి పై ప్రత్యేక శ్రద్దవహించి చదివించాలని ఆదేశించారు. వసతిగృహాలలో ఉదయం, సాయంత్రం పఠనా సమయాలను తప్పకుండా నిర్వహించాలని, ప్రతి ఆదివారం సాయంత్రం 3 నుండి 5 గంటల వరకు ప్రత్యేక సబ్జెక్టు ఉపాద్యాయులతో నిర్వహించే డయల్ యువర్ సబ్జెక్ట్ టీచరు కార్యక్రమాన్ని వినియోగించు కొని విద్యార్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. పాఠశాలల దత్తత అధికారులు ప్రతిరోజు తప్పనిసరిగా వారికి కేటాయించిన పాఠశాలను సందర్శించాలని జిల్లా కలెక్టరు తెలిపారు. విద్యార్థులు పరీక్షల వత్తిడికి గురికాకుండా వారికి కౌన్సిలింగు అందిచాలని, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించాలన్నారు. వసతి గృహాల నిర్వహణ గూర్చి మాట్లాడుతూ వసతి గృహాలలో విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శద్దవహించాలని ఆదేశించారు. నాణ్య మైన ఆహారం, శుభ్ర మైన మంచినీరు అందించాలని, పారిశు ద్యం పాటించాలని తెలిపారు. ఏపూట వండిన ఆహార పదార్థాలను ఆపూటమాత్రమే వండి, వడ్డించాలని, ఎక్కడైనా ఫుడ్ పాయిజను సంఘటనలు జరిగితే సంబంధిత వసతిగృహ అధికారులే బాధ్యులని, వారి పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సమీక్షా సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి జి. అప్పారావు నాయుడు, సాంఘిక సంక్షేమ అధికారి వరబాబు , వెనుకబడిన సంక్షేమశాఖ అధికారి శ్రీదేవి, వసతి గృహాల అధికారులు, సంక్షేమ అధికారులు, మండల విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

## ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై అమెజాన్‌లో ఆఫర్లు



ప్రేమికుల రోజు సమీపిస్తున్న వేళ, తమకు ఇష్టమైన వారికి ఎలాంటి బహుమతి ఇవ్వాలా అని చాలా మంది ఆలోచిస్తుంటారు. ఖరీదైన బహుమతులు ఇవ్వాలనే నియమమేమీ లేకపోయినా, కొత్త ఫోన్ కొనాలని ప్లాన్ చేస్తున్న వారికి మాత్రం ఇది సరైన సమయం. ముఖ్యంగా ప్రీమియం సెగ్మెంట్‌లో ఎంతో క్రేజ్ ఉన్న ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్‌పై అమెజాన్‌లో ఆకర్షణీయమైన ఆఫర్లు అందుబాటులోకి వచ్చాయి. ఈ ఆఫర్లను సరిగ్గా వినియోగించుకుంటే వేల రూపాయలు ఆదా చేసుకోవచ్చు.ప్రస్తుతం అమెజాన్‌లో ఐఫోన్ 17 ప్రో మ్యాక్స్ 256జీబీ మోడల్ ధర సుమారు రూ. 1,49,900గా ఉంది. ఇది ప్రీమియం ఫోన్‌కు ఉండే సాధారణ ధరే అయినప్పటికీ, కొన్ని ఆఫర్లతో దీనిని తక్కువ ధరకు సొంతం చేసుకోవచ్చు.ప్రైమ్ మెంబర్లు అమెజాన్ పే ఐసీఐసీఐ బ్యాంక్ క్రెడిట్ కార్డు ఉపయోగించి కొనుగోలు చేస్తే, సుమారు రూ. 7,495 వరకు క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. అయితే ఇది తక్షణ తగ్గింపు కాదు. ఈ మొత్తం అమెజాన్ పే బ్యాలెన్స్‌లో జమ అవుతుంది.ఈ ప్రయోజనం కార్డు వినియోగదారులను బట్టి మారుతుంది, చెక్‌అవుట్ సమయంలో తుది మొత్తం తెలుస్తుంది.దీంతో పాటు ఎక్స్ఛేంజ్ ఆఫర్ కూడా అందుబాటులో ఉంది. పాత స్మార్ట్‌ఫోన్‌ను ఎక్స్ఛేంజ్ చేయడం ద్వారా గరిష్ఠంగా రూ. 48,000 వరకు తగ్గింపు పొందవచ్చు. ఉదాహరణకు, మంచి కండిషన్‌లో ఉన్న ఐఫోన్ 15 మోడల్‌కు సుమారు రూ. 32,150 వరకు ఎక్స్ఛేంజ్ విలువ లభించే అవకాశం ఉంది.బ్యాంక్ క్యాష్‌బ్యాక్, ఎక్స్ఛేంజ్ విలువ, ఇతర చిన్న బోనస్‌లు అన్నీ కలిపితే కొనుగోలుదారులు సుమారు రూ. 39,645 వరకు ప్రయోజనం పొందవచ్చు. అయితే, పాత ఫోన్ కండిషన్‌ను బట్టి ఎక్స్ఛేంజ్ విలువ మారుతుందని గమనించాలి. డెలివరీ సమయంలో పాత ఫోన్‌ను పరిశీలించిన తర్వాతే తుది ఎక్స్ఛేంజ్ విలువను నిర్ధారిస్తారు. మొత్తం మీద, వాలెంటైన్స్ డే సందర్భంగా ప్రీమియం ఫోన్ కొనాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశమనే చెప్పాలి.

## ఎయిర్‌లైన్ కంపెనీల నష్టాలు రూ. 5,290 కోట్లు



గత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమానయాన సంస్థలు మొత్తం రూ. 5,289.73 కోట్ల నష్టాలను నమోదు చేశాయని ప్రభుత్వం వెల్లడించింది. ఇందులో ఎయిర్‌ఇండియా గ్రూప్ మాత్రమే రూ.9,808.12 కోట్ల నష్టాలను చూసిందని అధికారిక గణాంకాలు వెల్లడించాయి. దేశంలోని మొత్తం 11 ఆపరేటర్లలో, ఇండిగో, బ్లూ డార్ట్, స్టార్ ఎయిర్, ఇండియావన్ ఎయిర్ సంస్థలు మాత్రమే లాభాలను చూశాయి. పౌర విమానయాన శాఖ సహాయ మంత్రి మురళీధర్ మోహోల్ సోమవారం రాజ్యసభకు ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో దీనికి సంబంధించిన డేటాను అందించారు. దీని ప్రకారం, 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఎయిర్ ఇండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ వరుసగా రూ.3,975.75 కోట్లు, రూ. 5,832.37 కోట్ల నష్టాన్ని నమోదు చేయగా, అకాసా ఎయిర్ రూ. 1,986.25 కోట్ల నష్టాన్ని ప్రకటించింది. ప్రభుత్వ రంగ సంస్థ అయిన అలయన్స్ ఎయిర్ రూ.691.12 కోట్లు నష్టపోగా, స్పైస్‌జెట్ నష్టం రూ. 55.67 కోట్లుగా ఉంది. ఇతర ఎయిర్‌లైన్స్‌లో ఫ్లై91 (రూ. 67.65 కోట్లు), క్విక్‌జెట్ కార్గో (రూ. 1.34 కోట్లు) నష్టపోయాయి. అయితే, ఇండిగో రూ. 7,253.30 కోట్ల లాభాన్ని ఆర్జించగా, ఇతర సంస్థలు స్టార్ ఎయిర్ (రూ. 68.75 కోట్లు), బ్లూ డార్ట్ (రూ. 0.71 కోట్లు), ఇండియావన్ ఎయిర్ (రూ. 0.33 కోట్లు) లాభాలు చూశాయి.

## మళ్లీ పెరుగుతున్న వెండి, బంగారం ధరలు



బంగారం, వెండి ధరలు మళ్లీ పెరుగుతున్నాయి. అంతర్జాతీయ పరిణామాలు, అమెరికన్ డాలర్ బలహీనపడటంతో సోమవారం రాత్రి 10.30 గంటలకు బులియన్ మార్కెట్లో వెండి ధరలు 6 శాతానికి పైగా పెరిగి కిలో రూ.2.72 లక్షలకు చేరుకున్నాయి, బంగారం ధర దాదాపు 1 శాతం పెరిగి 10 గ్రాములకు రూ. 1.58 లక్షలకు చేరింది. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, హైదరాబాద్ మార్కెట్లో వెండి ధర కిలో రూ. 15 వేలు పెరిగి రూ.3,00,000కి చేరుకుంది. స్వచ్ఛమైన బంగారం పది గ్రాముల ధర రూ. 1,310 పెరిగి రూ. 1,58,500కి చేరింది.ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల పసిడి ధర రూ. 1,200 పెరిగి రూ. 1,44,750కి పెరిగింది. అమెరికన్ డాలర్ బలహీనపడటం, తక్కువ ధరకు కొనుగోళ్లు జరగడం వల్ల సోమవారం బంగారం ధరలు పెరిగాయి. డాలర్ ఇండెక్స్ దాదాపు 0.30 శాతం తగ్గి 97 స్థాయి వద్ద ట్రేడ్ అవుతోంది. దీనివల్ల బులియన్ ధరలను ప్రభావితం చేశాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ అన్నారు. గ్లోబల్ మార్కెట్లలోనూ ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో స్పాట్ వెండి ధర 2.81 శాతం పెరిగి ఔన్సు 80.21 డాలర్లకు చేరుకోగా, బంగారం ధర 1 శాతం పెరిగి ఔన్సుకు 5,012.94 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా జనవరిలో వరుసగా 15వ నెల కూడా బంగారం కొనుగోళ్ల పరంపరను కొనసాగించినట్టు డేటా వెలువడటంతో విలువైన లోహాలపై పెట్టుబడిదారుల సెంటిమెంట్ మరింత పెరిగిందని గాంధీ పేర్కొన్నారు.

# మరింత చౌకగా కార్ లోన్




ప్రభుత్వ రంగ బ్యాంక్ ఆఫ్ బరోడా కొత్తగా కారు కొనాలనుకునే వారికి భారీ గుడ్‌న్యూస్ ప్రకటించింది. కార్ లోన్ వడ్డీ రేట్లను 30 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్లు వెల్లడించింది. తగ్గించిన రేట్లు తక్షణమే అమల్లోకి వస్తాయని పేర్కొంది. ఈ నిర్ణయంతో తన ఫ్లోటింగ్ వడ్డీ రేటు ఇప్పుడు సంవత్సరానికి 7.6 శాతం నుంచి ప్రారంభమవుతుందని బీఓబీ ఓ ప్రకటనలో తెలిపింది. దీంతో బరోడా కార్ లోన్‌లపై ఏడాదికి 8.5 శాతం నుంచి స్థిర వడ్డీ రేటును అమలు చేయనున్నట్టు వివరించింది. 7.6 శాతం నుంచి ప్రారంభమయ్యే కొత్త రేటు కొత్త కారు కొనుగోలు సమయంలోనే అందుబాటులో ఉంటుందని, ఇది కూడా రుణగ్రహీత క్రెడిట్ ప్రొఫైల్‌పై ఆధారపడి ఉంటుందని బ్యాంక్ స్పష్టం చేసింది. తక్కువ వడ్డీ రేటును అందించడంతో పాటు, బ్యాంక్ కస్టమర్‌లకు ఎలాంటి అదనపు రుసుము చెల్లించకుండానే తమ కార్ లోన్‌ను ముందుగానే క్లియర్ చేయడానికి కూడా అవకాశం కల్పిస్తోంది. అయితే ఇది కేవలం ఫ్లోటింగ్ రేట్ లోన్‌లకు మాత్రమే వర్తిస్తుంది. మరింత సులభంగా చెప్పాలంటే, కార్ లోన్ తీసుకున్నవారు గడువు పూర్తవక ముందే లోన్‌ను ముగించవచ్చు. దీనికి బ్యాంక్ ఎలాంటి జరిమానా విధించదు. ఉదాహరణకు, ఐదేళ్ల కాలానికి కార్ లోన్ తీసుకున్నావారు, రెండేళ్ల తర్వాత, బోనస్ లేదా అదనపు సొమ్ము అందినప్పుడు లోన్ క్లియర్ చేయవచ్చు. దీనిపై బ్యాంక్ ఎలాంటి అదనపు ఛార్జీలు విధించదని పేర్కొంది.

# 1,00,000 మార్కు చేరనున్న సెన్సెక్స్



భారతీయ ఈక్విటీ మార్కెట్లు క్రమంగా లాభాల్లో కొనసాగుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో దేశీయ స్టాక్ మార్కెట్ రీ-రేటింగ్‌కు సిద్ధంగా ఉందని ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఈ క్రమంలో ఏడాది ఆఖరు నాటికి కీలక బెంచ్‌మార్క్ సెన్సెక్స్ 1,00,000 మార్కును చేరుకుంటుందని అంచనా వేసింది. కొవిడ్-19 మహమ్మారి తర్వాత దేశీయంగా ఆర్థిక పరిస్థితులు మెరుగుపడ్డాయి. ఫలితంగా స్టాక్ ధరలు పుంజుకునేందుకు అవసరమైన సానుకూల వాతావరణం మార్కెట్లలో కనిపిస్తోంది. ఆర్థిక వృద్ధిని పెంచడానికి ప్రభుత్వం, ఆర్‌బీఐ చర్యలు తీసుకుంటున్నాయి. వీటిలో వడ్డీ రేట్లను తగ్గించడం, బ్యాంకులు రుణాల జారీ సులభతరం చేయడం, వ్యవస్థలోకి మరింత నగదును చేర్చడం, మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వం కేటాయింపులు పెంచడం, పన్ను సంస్కరణలు వంటివి ఉన్నాయి. ఈ చర్యలన్నీ కంపెనీలు వేగంగా వృద్ధి చెందడానికి, ఎక్కువ లాభాలను ఆర్జించడానికి సహాయపడతాయి. తద్వారా స్టాక్ ధరలు పెరుగుతున్నాయి. ఇదే సమయంలో ఇతర మార్కెట్లతో పోలిస్తే భారత ఈక్విటీ మార్కెట్లు చౌకగా ఉండటం, ఇటీవల ర్యాలీ చేస్తుండటం, తాజాగా కొత్త గరిష్టాలకు చేరుతుండటం వల్ల భారతీయ స్టాక్‌లు ప్రస్తుతం ఆకర్షణీయంగా ఉన్నాయని మోర్గాన్ స్టాన్లీ అభిప్రాయపడింది. ఇవన్నీ మార్కెట్‌కు మద్దతు ఇస్తాయి. మెరుగుపడుతున్న వాణిజ్య సంబంధాలు, చైనాతో ఉద్రిక్తతలను తగ్గించడం కూడా స్టాక్ మార్కెట్లకు సానుకూల సంకేతాలుగా మారుతున్నాయి. వీటన్నిటి వల్ల ఈ ఏడాది డిసెంబర్ నాటికి సెన్సెక్స్ దాదాపు 95,000కి చేరుకుంటుందని మోర్గాన్ స్టాన్లీ అంచనా వేసింది.

# అరబిందో ఫార్మా లాభం రూ.910 కోట్లు




ఔషధ తయారీ సంస్థ అరబిందో ఫార్మా 2025-26 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో మెరుగైన ఫలితాలను ప్రకటించింది. కంపెనీ ఏకీకృత నికర లాభం గతేడాది ఇదే కాలంతో పోలిస్తే 7.6 శాతం వృద్ధితో రూ.910.29 కోట్లకు చేరింది. 2024-25 మూడో త్రైమాసికంలో నికర లాభం రూ.845.81 కోట్లుగా ఉంది. కంపెనీ ఆదాయం వార్షిక ప్రాతిపదికన రూ.7,978.52 కోట్ల నుంచి 8.4 శాతం వృద్ధితో రూ.8,646 కోట్లకు చేరింది. ఐరోపా మార్కెట్, యాంటీ రెట్రోవైరల్ విభాగాల్లో విక్రయాలు ఈ వృద్ధికి దోహదం చేశాయి. అమెరికా మార్కెట్‌లో రూ.3,729 కోట్ల విక్రయాలు నమోదయ్యాయి. సమీక్షా త్రైమాసికంలో కొత్తగా 9 ఉత్పత్తులను మార్కెట్లోకి విడుదల చేసింది. ఐరోపా ఆదాయం 27.4 శాతం పెరిగి, రూ.2,703 కోట్లకు చేరింది. ఏపీఐ వ్యాపారం 4.3 శాతం క్షీణించి, రూ.963 కోట్లకు పరిమితమైంది. విద్యుత్ ఖర్చుల ఆదాలో భాగంగా గరుడ రెన్యూవబుల్స్‌లో రూ.66 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఖర్చులను తగ్గించుకునే చర్యల్లో భాగంగా తన అనుబంధ సంస్థ ఆరో వ్యాక్సిన్స్‌ను మరో అనుబంధ సంస్థ క్యూరేటెక్ బయోలాజిక్స్‌తో విలీనం చేయనున్నట్లు కంపెనీ వెల్లడించింది. కంపెనీ స్వతంత్ర డైరెక్టర్‌గా పునీతా కుమార్ సిన్హాను నియమిస్తూ బోర్డు నిర్ణయం తీసుకుంది. 'మా ప్రధాన మార్కెట్లైన అమెరికా, ఐరోపాలలో గిరాకీ నిలకడగా ఉంది. దీంతో ఈ త్రైమాసికంలో స్థిరమైన పనితీరు కనిపించింది.

# పీఎఫ్ ఉపసంహరణ కోసం.. కొత్త ఈపీఎఫ్ఓ యాప్




ఉద్యోగుల భవిష్య నిధి (ఈపీఎఫ్) చందాదారులు, తమ ఈపీఎఫ్‌లో ఉన్న సొమ్మును యూపీఐ పేమెంట్ గేట్‌వే ద్వారా వారి బ్యాంకు ఖాతాల్లోకి ఉపసంహరించుకునే సదుపాయం ఈ ఏడాది ఏప్రిల్ నుంచి అందుబాటులోకి రానుంది. ఇందుకోసం సరికొత్త ఈపీఎఫ్ఓ మొబైల్ యాప్‌ను రూపొందిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈపీఎఫ్‌లో కొంత భాగం మినహా మెజారిటీ వాటాను చందాదారులు తమ బ్యాంకు ఖాతాలోకి యూపీఐ

ద్వారా ఉపసంహరించుకునే సౌలభ్యాన్ని తీసుకొచ్చే ప్రాజెక్టుపై కార్మిక శాఖ పనిచేస్తుంది. ఈపీఎఫ్ఓ సరికొత్త మొబైల్ యాప్‌ను తీసుకురానుందని, ఇందులో సభ్యులు యూపీఐ ద్వారా సొమ్మును వెనక్కి తీసుకోవచ్చని, పాస్‌బుక్ బ్యాలెన్స్ వంటి ఇతర సేవలను కూడా పొందొచ్చని వెల్లడించాయి. కొత్త మొబైల్ యాప్‌లో బ్యాంకు ఖాతాలకు బదిలీ చేసేందుకు ఎంత ఈపీఎఫ్ మొత్తం అందుబాటులో ఉంది అనే వివరాలను చందాదారులు తెలుసుకోవచ్చు. చందాదారులు లావాదేవీలను పూర్తి చేయడానికి, వారి బ్యాంక్ ఖాతాలకు నిధులు భద్రంగా వెళ్లడానికి లింక్ చేసిన యూపీఐ పిన్‌ను వినియోగించాలి. సేవలను మెరుగుపరచడానికి, సాంకేతిక లోపాలను తొలగించడానికి ప్రస్తుతం 100 డమ్మీ ఖాతాలతో ఈపీఎఫ్ఓ ట్రయల్స్ నిర్వహిస్తోంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఈ యాప్‌ను తీసుకొచ్చేందుకు కార్మిక శాఖ సన్నద్ధమవుతోంది.

# క్యూబాకు రెండు నౌకలు మానవతాసాయాన్ని పంపిన మెక్సికో

క్యూబాకు మానవతాసహాయంతో రెండు నౌకలను పంపినట్లు మెక్సికో విదేశాంగ శాఖ ఆదివారం తెలిపింది. వెనిజులా అధ్యక్షుడు మదురో, ఆయన భార్య సిలియా ఫ్లోరిస్‌లను అమెరికా కిడ్నాప్ చేసిన అనంతరం వెనిజులా నుండి చమురు సరఫరా నిలిచిపోవడంతో క్యూబా తీవ్ర ఇబ్బందుల్లో పడింది. 814 టన్నుల సహాయం పంపిణీ చేసినట్లు ఆదేశ విదేశాంగ శాఖ వెల్లడించింది. క్యూబాకు సామగ్రిని తీసుకువెళుతున్న రెండు నావికాదళ నౌకలు ఆదివారం బయలుదేరాయని, నాలుగురోజుల్లో క్యూబాకు చేరుకుంటాయని పేర్కొంది. తాజా పాలపొడి, మాంసం, బియ్యం, బీన్స్, వ్యక్తిగత పరిశుభ్రతకు సంబంధించిన వస్తువులను పంపిణీ చేసినట్లు తెలిపింది. మరో 1500టన్నుల ఆహారపదార్థాలు పంపిణీ చేసేందుకు వేచి ఉన్నాయని పేర్కొంది. అయితే క్యూబాకు చమురు రవాణా చేసే ఏ దేశంపైనైనా సుంకం విధిస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల బెదిరింపులకు దిగిన సంగతి తెలిసిందే. దీంతో క్యూబాకు చమురును పంపిణీ చేసే మార్గం కోసం మెక్సికో అన్వేషిస్తోంది. గతేడాది, మెక్సికో సుమారు 500 మిలియన్ డాలర్ల విలువైన చమురు మరియు పెట్రోలియం ఉత్పత్తులను క్యూబాకు రవాణా చేసినట్లు ప్రభుత్వరంగ సంస్థ పెమెక్స్ గతవారం ద

తెలిపింది. క్యూబాపై అమెరికా సామ్రాజ్యవాద దాడిని రష్యా తీవ్రంగా ఖండించింది. విమానాలు, రవాణాకు అవసరమైన ఇంధన సరఫరాపై ఆంక్షలు విధించడంతో క్యూబాలో పరిస్థితి క్లిష్టంగా మారిందని రష్యా అధ్యక్ష ప్రతినిధి డిమిత్రి పెస్కోవ్ సోమవారం పేర్కొన్నారు. అమెరికా ఆంక్షలను కఠినతరం చేయడం పరిస్థితి మరింత దిగజారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# సాంకేతికత రంగంలో 'ఆమె'ను పాత్ర ఎక్కడా!

నేటి అత్యాధునిక డిజిటల్-ఏఐ యుగంలో యువత అవకాశాలకు హద్దులు లేకుండా పోతున్నాయి. సైన్స్, టెక్నాలజీ రంగాలు కొత్తపుంతలు తొక్కుతూ భూమిని కుగ్రామంగా మార్చి వేశాయి. నేటి విద్యావంతులు, వృత్తిపరమైన నిపుణులు, టెక్నోక్రాట్లు దినదినం నూతన ఆవిష్కరణలు, విలక్షణ ఆలోచనలతో సరి కొత్త ప్రపంచాన్ని రుచి చూపిస్తున్నారు. సైన్స్-టెక్నాలజీ రంగాల్లో పురుషులు, కళాశాల యువకులు మాత్రమే అధికంగా ఉండడం, మహిళలు/బాలికల సంఖ్య అతి తక్కువగా ఉండడంతో శాస్త్రసాంకేతిక రంగాల్లో జరగవలసిన ప్రగతి నమోదు కావడంలేదు. ప్రకృతిలో సగం అయిన మహిళాశక్తియుక్తులను కూడా ఈ రంగంలో వినియోగిస్తే సత్వర సత్ఫలితాలు వస్తాయని గమనించాలి. నేడు విద్యాలయాల్లో సైన్స్-టెక్నాలజీ విద్యను అభ్యసించే బాలికలు, యువతుల సంఖ్య చాలా తక్కువగా ఉంటున్నది. ఈ మధ్య కాలంలో సైన్స్ చదివే బాలికలు, యువతుల సంఖ్య కొంత వరకు పెరిగినా సాధించాల్సింది చాలా ఉందని గమనిస్తూ వారిని ఆయా రంగాల్లో ప్రోత్సహించడం అవసరం అని తెలుసుకోవాలి. ప్రపంచ తొలి మహిళా నోబెల్ పురస్కార గ్రహీత మేడమ్ క్యూరీ, రసాయనశాస్త్రంలో తొలి డాక్టరేట్ పొంది భారతీయ పరిశోధకురాలు అసిమా చటర్జీ లాంటి కొందరు మహిళలు సైన్స్ లోతులను చూసి తమ వంతు పరిశోధన ఫలితాలను ప్రపంచానికి అందించడం చూసాం. మేడమ్ క్యూరీ రెండు నోబెల్ బహుమతులను పొందిన ఏకైక మహిళగా చరిత్ర సృష్టించారు. సైన్స్ రంగంలో వెలుగొందిన మహిళలను ఆదర్శంగా తీసుకొని నేటి ప్రపంచ వనితలు సైన్స్ రంగాన్ని ఎంచుకొని మహోన్నత శిఖరాలను తాకే విధంగా తమ వైజ్ఞానిక పరిణతిని ప్రదర్శించాలనే సందేశం ఇవ్వడానికి, నేటి బాలికలు/యువతులను సైన్స్ వైపు ఆకర్షించడానికి ఐరాస-యూనిసెఫ్ చొరవతో 2015 నుంచి ప్రతి ఏట "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినోత్సవాన్ని" పాటించడం కొనసాగుతున్నది. పాఠశాలలో బాలికలు, ఉపాధ్యాయులు, విద్యాలయ యాజమాన్యాలు, తల్లితండ్రులు, పౌర సమాజం, శాస్త్ర సాంకేతిక శాస్త్రజ్ఞుల సంఘాలు, ప్రభుత్వాలు, సంబంధిత వర్గాలు ఐక్యతతో నడుంబించి బాలికలు/యువతుల దృష్టిని "స్టెమ్- ఎస్‌టిఈఎం"- సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్ అండ్ మ్యాథమాటిక్స్ రంగాల వైపు మరల్చే ప్రయత్నాలు చురుకుగా చేయడం ద్వారా మరింత వేగంగా వైజ్ఞానిక పరిశోధన ప్రగతి నమోదు అవుతుందని ప్రచారం చేయడం జరగాలి. నేడు 33 శాస్త్రం మహిళా శాస్త్రజ్ఞులు, 35 శాతం బాలికలు/యువతులు స్టెమ్ రంగంలో కొనసాగుతున్నారని, దీనిని 50 శాతానికి పెంచాల్సిన అవసరం ఉందని పురుషాధిక్య సమాజం బేషరతుగా ఒప్పుకోవాలి. సైన్స్-టెక్నాలజీ (స్టెమ్) రంగంలో లింగ సమానత్వ సాధన సాకారం కావడానికి కావలసిన ప్రచారం, తగు ప్రోత్సాహం ఇవ్వడానికి ప్రతి ఏట11 ఫిబ్రవరిన "సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం" నిర్వహిస్తున్నారు. 2026 నిర్వహిస్తున్న 'సైన్స్‌లో మహిళలు, బాలికల అంతర్జాతీయ దినం' ఇతివృత్తంగా "సైన్స్-టెక్నాలజీ రంగా తలుపులు తెరిచి "ప్రణాళికలు ప్రభావం చూపడం : స్టెమ్ విద్యలో లింగ అసమానతల తగ్గింపు" అనే అంశాన్ని తీసుకొని పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తున్నారు. 1901 నుంచి 2024 వరకు 1,012 మంది శాస్త్రజ్ఞులు నోబెల్ బహుమతులను పొందగా, అందులో 64 మంది మాత్రమే మహిళా శాస్త్రవేత్తలు ఉండడం విచారకరం. ఇప్పటి వరకు సైన్స్ రంగాల్లో 976 (28 సంస్థలు అదనం) మంది సైంటిస్టులు నోబెల్ బహుమతులు పొందగా, అందులో 25 మంది మాత్రమే మహిళలు ఉండడం గమనార్హం. మెడిసిన్ రంగ నోబెల్ బహుమతుల్లో 5.6 శాతం, రసాయన శాస్త్రంలో 4.1 శాతం భౌతికశాస్త్రంలో 1.8 శాతం మహిళలు మాత్రమే ఉండడం సోచనీయం. ఈ గణాంకాలు మన ప్రస్తుత పురుష సమాజ కర్తవ్యాన్ని వేలెత్తి చూపుతున్నాయి. నేటి పౌర సమాజం, ముఖ్యంగా పురుష పుంగవులు తగిన చొరవను చూపుతూ బాలికలను, యువతులను స్టెమ్ రంగాల వైపు ఆకర్షించడం జరగాలి. 'మహిళలకు సైన్స్ అవసరం' కన్న 'సైన్స్‌కు మహిళలు అవసరం' అనే నినాదాన్ని నిజం చేయాలి. సైన్స్-టెక్నాలజీ రంగం మహిళలకు తగినది కాదనే దురభిప్రాయాన్ని చెరిపేసి, చిన్న ప్రయోగశాల నుంచి అనంత అంతరిక్షం వరకు మహిళలు ఎదగడం చూద్దాం. సైన్స్-టెక్నాలజీ రంగాలకు బాలికలు, యువతులను ఆకర్షిస్తూ, తగు స్కాలర్‌షిప్స్ అందిస్తూ, మహిళా వైజ్ఞానిక శాస్త్రవేత్తల ప్రగతిని గుర్తిస్తూ ముందుకు సాగుదాం. సైన్స్-టెక్నాలజీ రంగాల్లో 'ఆమె' మేధో సంపత్తిని పెట్టుబడిగా పెడదాం.

# వారానికి ఒక్క పెగ్ వేసినా రిస్క్ తప్పదా?



ఒక్క పెగ్ వేస్తే ఆరోగ్యం బాగుంటుందని చాలా మంది నమ్ముతుంటారు. కానీ, డాక్టర్ ఎర్నెస్ట్ హాక్ వంటి నిపుణులు మాత్రం వారానికి ఒక్క డ్రింక్ తీసుకున్నా అది ప్రమాదకరమే.. మద్యం విషయంలో సురక్షితమైన పరిమితి అంటూ ఏదీ లేదు అని కుండబద్దలు కొడుతున్నారు. అమెరికాలో 2019లో నమోదైన 1.8 మిలియన్ క్యాన్సర్ కేసుల్లో సుమారు లక్ష కేసులు మద్యం వల్లే సంభవించాయి. పొగాకు, రేడియేషన్, ఆస్బెస్టాస్.. వీటి వల్ల క్యాన్సర్ వస్తుందని అందరికీ తెలుసు. కానీ, ఆల్కహాల్ కూడా అదే స్థాయి ప్రమాదకరమైన 'కార్సినోజెన్' (క్యాన్సర్ కారకం) అని చాలా మందికి తెలియదు. అమెరికాలో జరిగిన తాజా సర్వే ప్రకారం, సగం మంది అమెరికన్లకు మద్యం వల్ల క్యాన్సర్ వస్తుందనే విషయమే తెలియదు. కానీ, వైద్య శాస్త్రం మాత్రం మద్యం సేవించడం వల్ల ఏడు రకాల క్యాన్సర్ల ముప్పు స్పష్టంగా పెరుగుతుందని హెచ్చరిస్తోంది. అసిటాల్డిహైడ్ : శరీరం మద్యాన్ని విచ్ఛిన్నం చేసినప్పుడు 'అసిటాల్డిహైడ్' అనే విష పదార్థం తయారవుతుంది. ఇది మన కణాలలోని డీఎన్ఏ, ప్రోటీన్లను దెబ్బతీస్తుంది. ఫలితంగా కణాలు అదుపు తప్పి పెరిగి క్యాన్సర్‌కు దారితీస్తాయి. ఫ్రీ రాడికల్స్ ఉత్పత్తి: మద్యం సేవించడం వల్ల శరీరంలో హానికరమైన 'ఫ్రీ రాడికల్స్' పెరుగుతాయి. ఇవి శరీరంలో ఇన్ఫ్లమేషన్ (మంట) కలిగించి డీఎన్ఏను నాశనం చేస్తాయి. హార్మోన్ల అసమతుల్యత: ఆల్కహాల్ వల్ల శరీరంలో ఈస్ట్రోజెన్ హార్మోన్ స్థాయిలు పెరుగుతాయి. దీనివల్ల ముఖ్యంగా మహిళల్లో రొమ్ము క్యాన్సర్ వచ్చే ముప్పు గణనీయంగా పెరుగుతుంది. పోషకాల గ్రహణశక్తి దెబ్బతినడం: మద్యం వల్ల విటమిన్లు, పోషకాలను శరీరం గ్రహించలేకపోతుంది, ఇది రోగనిరోధక శక్తిని తగ్గించి క్యాన్సర్‌కు అనుకూలమైన వాతావరణాన్ని సృష్టిస్తుంది. మద్యం ప్రభావం పురుషుల కంటే మహిళలపై ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. మహిళల్లో: వారానికి ఒక డ్రింక్ కంటే తక్కువ తీసుకునే వారిలో క్యాన్సర్ ముప్పు 16% ఉంటే, రోజుకు ఒక పెగ్ వేసే వారిలో అది 19% కి, రెండు పెగ్గులు తీసుకునే వారిలో 22% కి పెరుగుతుంది. పురుషుల్లో: ఈ ముప్పు వరుసగా 10%, 11%, 13% గా ఉంటుంది. మహిళల శరీర బరువు తక్కువగా ఉండటం మరియు మద్యాన్ని అరిగించే ఎంజైములు తక్కువగా ఉండటం వల్ల వారు త్వరగా క్యాన్సర్ బారిన పడే అవకాశం ఉంది.

# వీకెండ్‌లో ఎంజాయ్ చేసేందుకు మరో రెండు స్పాట్స్?



వీకెండ్ వస్తే ఎక్కడికి వెళ్లాలని ఆలోచిస్తున్నారా..? ఏదైనా ప్రాంతానికి వెళ్లి ఫ్రెండ్స్, కుటుంబసభ్యులతో చిల్ అవ్వాలనుకుంటున్నా?రా..? అయితే హైదరా?బాద్‌లో ఉండే ప్రజలకు గుడ్‌న్యూస్. వీకెండ్‌లో ఎంజాయ్ చేయాలనుకునేవారి కోసం త్వరలో మరో రెండు స్పాట్లు అందుబాటులోకి రానున్నాయి. హైదరాబాద్‌లో ఇప్పటికే అనేక పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. చార్మినార్, నెహ్రూ జూలాజికల్ పార్క్, గొల్కోండ కోట, ట్యాంక్‌బండ్ లాంటి టూరిస్ట్ ప్రదేశాలు చాలానే ఉన్నాయి. ఇక షాపింగ్ మాల్స్, గేమింగ్ జోన్లు వంటికి నగరంలో ఎక్కడికక్కడ ఉన్నాయి. వీకెండ్‌లో ఫ్రెండ్స్, కుటుంబసభ్యులు, ఆఫీస్ కోలీగ్స్‌తో ఎంజాయ్ చేయాలనుకునేవారికి ఇవి మంచి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. అయితే వీకెండ్‌లో చిల్ అవ్వాలనుకునేవారి కోసం నగరంలో త్వరలో మరో రెండు స్పాట్లు కూడా అందుబాటులోకి రాబోతున్నాయి. నీటిపై తేలియాడుతూ సముద్రం ఫీల్‌ను ఎంజ్ చేస్తూ చక్కగా ఫ్రెండ్స్, ఫ్యామిలీతో హాయిగా గడపాలనుకునేవారి కోసం టూరిజం శాఖ రెండు టూరిస్ట్ ప్రదేశాలను అభివృద్ధి చేయనుంది. నగరంలో ట్యాక్‌బండ్ అంటే తెలియనివారు ఎవరూ ఉండరు. భాగ్యనగరంలో బెస్ట్ టూరిస్ట్ స్పాట్ ఇది. ఇక్కడ ఎప్పుడూ జనాలు సందడి చేస్తూ ఉంటారు. ఇక సాయంత్రం, రాత్రి సమయాల్లో అయితే ప్రజలు ఇక్కడ తెగ ఉంటారు. ఇప్పటికే ట్యాక్‌బండ్‌లో విహరించేందుకు బోటింగ్ సౌకర్యం అందుబాటులో ఉంది. బోట్‌లో తిరుగుతూ నీళ్లల్లో ట్యాక్‌బండ్ మొత్తం చుట్టేయవచ్చు. అయితే త్వరలో హౌజ్ బోటులను కూడా తెలంగాణ టూరిజం ప్రవేశపెట్టనుంది. వీటిల్లో రెండు డబుల్ బెడ్రూంలు ఉంటాయి. అలాగే ఈ బోటుల్లో ఫుడ్ క్యాంటీన్లతో పాటు ఇతర సౌకర్యాలు అన్నీ ఉంటాయి. నీటిపై తేలియాడే ఇల్లు లాంటి ఈ బోటుల్లో వీకెండ్స్‌లో మంచిగా చిల్ అవ్వొచ్చు. ఫ్యామిలీ కోసం బెడ్ రూమ్స్ కూడా వీటిల్లో ఉంటాయి. హుస్సేన్ సాగర్‌లో రెండు హౌజ్ బోట్లను ప్రవేశపెట్టనుండగా.. ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని మరిన్ని అందుబాటులోకి తీసుకొస్తారు. ఇక దుర్గం చెరువులో 6 బోట్లను తీసుకురానున్నారు. ఒక్కో బోటులో రెండు డబుల్ బెడ్ రూంలు ఉంటాయి. దీంతో మొత్తం 12 బెడ్ రూంలు


అందుబాటులో ఉంటాయి. ఈ బోట్ల నిర్వహణ, బాధ్యతలను ప్రైవేట్ ఏజెన్సీలకు ప్రభుత్వం అప్పగించనుందని తెలుస్తోంది. అలాగే ప్రభుత్వమే నిర్వహించాలా లేదా పీపీపీ పద్ధతిలో నిర్వహించాలా అనే దానిపై కూడా ఆలోచనలు చేస్తోంది. త్వరలో ఈ హౌజ్ బోట్లు ట్యాక్ బండ్, దుర్గం చెరువుల్లో అందుబాటులోకి రానున్నాయి. కాగా ఇప్పటికే నగరంలో అనేక టూరిస్ట్ స్పాట్స్ ఉండగా.. వీటి రాకతో నగరంలో ప్రజలకు మరో కొత్త అనుభూతి కలగనుంది. నగరంలో వీకెండ్ వస్తే పర్యాటక ప్రదేశాలు అన్నీ జనాలతో కిక్కిరిసి ఉంటాయి. దీంతో ఈ హౌజ్ బోట్లు సక్సెస్ అవుతాయని పర్యాటకశాఖ అధికారులు భావిస్తున్నారు.

# ఫ్రిజ్‌లో పెట్టిన కొత్తిమీర చెడిపోతుందా?



ఐతిబిఇష్టవని ఎతిజూబ: కొత్తిమీరను ఎక్కువ కాలం తాజాగా ఉంచుకోవాలనుకుంటే కొన్ని ట్రిక్స్ పాటించడం చాలా ముఖ్యం. చాలా మంది కొత్తమీరను ఫ్రిజ్‌లో పెట్టిన తర్వాత కూడా వాడిపోవడం, కుళ్లిపోవడం జరుగుతుంది. కొత్తిమీర ఇది లేకుండా ఏ వంట పూర్తి కాదు. వంట చేశాక చివరగా కొత్తమీద వేస్తే ఆ రుచే మారిపోతుంది. అందుకే ప్రతి ఒక్కరు కూరల్లో కొత్తిమీర వాడుతుంటారు. అంతేకాదు కొత్తిమీరతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే మనం మార్కెట్ నుంచి కొత్త మీరను కొని తెచ్చిన తర్వాత ముందుగా ఫ్రిజ్‌లో పెడతాము. ఎందుకంటే బయట పెడితే త్వరగా వాడిపోతుంది. అందుకే ఫ్రిజ్‌లో స్టోర్ చేస్తాము. కానీ ఫ్రిజ్‌లో పెట్టినా అది వాడిపోవడం, చెడిపోవడం జరుగుతుంది. దీంతో కొత్తిమీర వృథా అవుతుంది. మీరు కొత్తిమీరను ఫ్రిజ్‌లో పెట్టినా చెడిపోతుంటే ఈ ట్రిక్ వాడి చూడండి. ఎప్పుడు కూడా తాజాగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. కొత్తిమీరను ఎక్కువ కాలం తాజాగా ఉంచుకోవాలనుకుంటే కొత్తిమీరను తీసుకొని కడగాలి. ఇప్పుడు కొత్తిమీరను ఒక గుడ్డ లేదా టిష్యూపై పరిచి పూర్తిగా ఆరబెట్టండి. ఆకులు చెడిపోవడానికి తేమ అతిపెద్ద కారణం. దీని ప్రకారం.. కొత్తిమీరను పూర్తిగా ఆరబెట్టడం మంచిది. కొత్తిమీరను తాజాగా ఉంచడానికి ఇది ఒక గొప్ప మార్గం. కొత్తిమీర ఎక్కువ కాలం తాజాగా ఉండాలంటే, దుకాణం నుండి కొన్న తర్వాత దాని ఆకులను కత్తెరతో కత్తిరించాలి. తరువాత దానిని నీటిలో నానబెట్టి ఒక గుడ్డలో చుట్టాలి. ఇది చాలా రోజులు తాజాగా ఉంటుంది. కొత్తిమీరను కట్టలుగా కొనే వారు నీటిలో కొద్దిగా వెనిగర్ వేసి చల్లుకోవచ్చు. కొత్తిమీరను ఒక గుడ్డలో చుట్టి ఫ్రీజర్‌లో ఉంచడం ద్వారా ఎక్కువ కాలం తాజాగా ఉంచవచ్చు. దీనివల్ల అది త్వరగా చెడిపోకుండా ఉంటుంది. లేకపోతే కొత్తిమీరను ప్లాస్టిక్ సంచిలో చుట్టి ఫ్రీజర్‌లో ఉంచాలి. కొత్తిమీరను కడిగి ఎండబెట్టి దాని వేర్లను కత్తిరించండి. ఆకులను బాగా నానబెట్టండి. తరువాత వాటిని చిన్న ముక్కలుగా కోయండి. తరిగిన కొత్తిమీరను గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయండి. ఇది చాలా కాలం పాటు తాజాగా ఉంటుంది.

# మగవాళ్ళను వేధిస్తోన్న ఆ సమస్యలకు ఈ గింజలతో గుడ్ బై చెప్పేయండి!




ఈ ప్రకృతిలో మనకీ తెలియని ఎన్నో మొక్కలు ఉన్నాయి. అవి మన ఆరోగ్య సమస్యలకు కూడా చెక్ పెట్టగలవు. ఎందుకంటే, వీటిలో ఔషధ గుణాలు కూడా ఉన్నాయి. అయితే, ఇప్పుడు చెప్పుకోబోయే గింజలు డేంజర్ అని చెబుతారు. ప్రకృతిలో పెరిగే ప్రతి మొక్క ఏదోక వ్యాధిని తగ్గించగలవు. కొన్ని మనల్ని కాపాడతాయి. మరికొన్ని విషపూరితంగా ఉంటాయి. అయితే, ఎంతటి విషాన్ని అయినా మార్చే శక్తీ ఆయుర్వేదానికి మాత్రమే ఉంది. వాటిలో ముషిణి గింజలు కూడా ఒకటి. వీటిని మనం 'విషముష్టి' అని పిలుస్తాము. ఇవి డేంజర్ కానీ, మంచిగా క్లీన్ చేస్తే దీనికి మించిన ఔషధం ఎక్కడా దొరకదని నిపుణులు చెబుతున్నారు. కీళ్ల నొప్పులు: ఎన్నో ఏళ్ల నుంచి కీళ్ల నొప్పులతో బాధ పడే వారికీ దీనిని తైలాలుగా చేసి దానిని నివారిస్తారు. అంతేకాదు, కండరాల నొప్పులకు కూడా దీనితో చేసిన మందులను ఉపయోగిస్తారు. పక్షవాతంతో బాధ పడే వారికీ ఈ గింజలు ఓ వరం. అంతేకాదు, నరాల బలహీనత వంటి సమస్యలకు కూడా వీటి నుంచి మందులు తయారు చేస్తారు. ఇంకా చెప్పాలంటే విపరీతమైన కడుపునొప్పికి కూడా చెక్ పెట్టగలవు. అయితే ఇక్కడ తెలుసుకోవాల్సిన ముఖ్య విషయం ఏంటంటే.. ఈ ముషిణి గింజలను డైరెక్ట్ గా అస్సలు తినకండి. చాలా డేంజర్. వీటిని పచ్చిగా అస్సలు తినకూడదు. ఆయుర్వేద నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే వీటిని వాడాలి. అలా అని మోతాదుకి మించి వాడకూడదు. అయితే ఇక్కడ తెలుసుకోవాల్సిన ముఖ్య విషయం ఏంటంటే.. ఈ ముషిణి గింజలను డైరెక్ట్ గా అస్సలు తినకండి. చాలా డేంజర్. వీటిని పచ్చిగా అస్సలు తినకూడదు. ఆయుర్వేద నిపుణుల పర్యవేక్షణలో మాత్రమే వీటిని వాడాలి. అలా అని మోతాదుకి మించి వాడకూడదు.

# నోరూరించే పల్లీ చట్నీ ఇలా చేస్తే.. ఒక్క మెతుకు కూడా వదలరు!



ఇప్పటి వరకు ఎన్నో రకాల పచ్చళ్ళు తినే ఉంటారు. కానీ, అన్నింటిలో పల్లీల చట్నీ రుచిగా ఉంటుంది. అయితే, మీరు లేట్ చేయకుండా వేరుశనగ పల్లీ చట్నీ ఎలా తయారు చేయాలి? ఇప్పటికీ రోటీ పచ్చళ్ళు ఏంతో మంది తింటారు. అయితే, ఇది కొందరు మాత్రమే మంచిగా చేయగలరు. చట్నీ ఏదయినా అన్ని కరెక్ట్ గా వేసి చేస్తే అదిరిపోద్ది. చికెన్ కూడా సరిపోదు. ఆకలి వేస్తే ఏదోకటి తినాలనిపిస్తుంది. ఇక కొందరికి కారంగా తినాలనిపిస్తూ ఉంటుంది. అలాంటి సమయంలో పల్లీల చట్నీ చేసుకుని తింటే మీరు మంచి భోజనం తిన్నామనే ఫీలింగ్ కూడా ఉంటుంది. కావాల్సిన పదార్థాలు : పల్లీలు, ఎండుమిర్చి అయితే ఇది, లేకపోతే పచ్చిమిర్చిని అయినా తీసుకోవచ్చు, వెల్లుల్లి రెబ్బలు, చింతపండు, తాలింపు కోసం.. ఆవాలు, జీలకర్ర, కరివేపాకు, ఎండుమిర్చి, నూనె, రుచికి సరి పడినంత ఉప్పు. ముందుగా పాన్ తీసుకుని దానిలో శనగ గింజలు వేసి బాగా వేయించాలి. ఆ తర్వాత వాటిని పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత పాన్ తీసుకుని దానిలో కొద్దిగా నూనె వేసి ఎండుమిర్చి లేదా పచ్చి మిర్చిని వేసి బాగా వేయించాలి. ఇక ఇప్పుడు దానిని తీసుకుని గ్రైండ్ చేసుకోవాలి. మధ్యలో కొంచం చింతపండు కూడా వేసి మళ్ళీ మిక్సీ పట్టుకోవాలి. దానిని ఇప్పుడు ఒక బౌల్ లోకి తీసుకుని తాలింపు పెట్టుకోవాలి. అంతే, వేడి వేడి పల్లీల చట్నీ రెడీ.

# రాజసం ఉట్టిపడేలా.. చీరకట్టులో రాశి ఖన్నా అందాలు..



టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ అంటూ భాషతో సంబంధం లేకుండా వరుస భాషా చిత్రాలలో నటిస్తూ మరింత బిజీగా మారిపోయింది ప్రముఖ హీరోయిన్ రాశి ఖన్నా. 2013లో 'మద్రాస్ కేఫ్'అనే సినిమాతో హిందీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తెలుగులో 2014లో అక్కినేని కుటుంబం నటించిన 'మనం' అనే సినిమాలో కేమియో పాత్రలో కనిపించి బాగా ఆకట్టుకుంది. ఆ తర్వాత ఊహలు గుసగుసలాడే సినిమాతో హీరోయిన్ గా భారీ క్రేజీ సంపాదించుకొని జోరు, జిల్, బెంగాల్ టైగర్, సుప్రీం, జై లవకుశ, రాజా ది గ్రేట్, తొలిప్రేమ తదితర చిత్రాలలో నటించి హీరోయిన్గా భారీ పాపులారిటీ అందుకుంది.

సోషల్ మీడియాలో యాక్టివ్ గానే ఉన్న రాశి ఖన్నా బ్లాస్ట్ అయ్యే అందాలతో కుర్రాళ్లను ఉక్కిరి బిక్కిరి చేస్తోంది. అప్పుడప్పుడు గ్లామర్ ఫోటోలతో కూడా సడన్ సర్ప్రైజ్ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ.. తాజాగా చీరకట్టులో మరింత అందంగా ఆకట్టుకుంటోంది. చీరకట్టులో కూడా అందాలను దాస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన ఈమె.. ఈ ఫోటోలు చూసి అభిమానులు లవ్ , ఫైర్ సింబల్ తో వైరల్ చేస్తున్నారు. ఈ అమ్మడు చీరకట్టులో ఫోటోలు తెగ వైరల్ గా మారుతున్నాయి. ఇంకొంతమంది రాజసం ఉట్టిపడేలా చీర కట్టులో ఆకట్టుకుంటోంది అంటూ కామెంట్లు చేస్తున్నారు.రాశి ఖన్నా చివరిగా 2025 లో వచ్చిన 'తెలుసు కదా' అనే సినిమాలో నటించింది. ఈ సినిమా కూడా ఫ్లాప్ గా నిలిచింది. ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే.. పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాతో పాటుగా తమిళంలో ఒక సినిమా, హిందీలో మూడు చిత్రాలలో నటిస్తోంది. గతంలో చాలా బొద్దుగా ఉండే రాశి ఖన్నా ఈ మధ్యకాలంలో మరింత స్లిమ్ముగా మారి వరుస అవకాశాలను అందుకుంటోంది. తన పాత్ర నచ్చితే మాత్రం రాశి ఖన్నా సెకండ్ హీరోయిన్గా కూడా నటించడానికి సిద్ధంగానే ఉంటుంది.గతంలో కూడా ఇలా ఎన్నో చిత్రాలలో నటించి మంచి విజయాలను అందుకుంది.

ప్రస్తుతం ఈమె ఫోకస్ మొత్తం ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా పైనే పెట్టిందని చెప్పవచ్చు. ప్రముఖ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా నటిస్తున్న ఈ చిత్రంలో రాశి ఖన్నాతో పాటు యంగ్ బ్యూటీ శ్రీలీలా కూడా హీరోయిన్గా నటిస్తోంది. ముఖ్యంగా 13 ఏళ్ల తర్వాత మళ్లీ హరీష్ శంకర్ – పవన్ కళ్యాణ్ కాంబో రిపీట్ కాబోతుండడంతో అంచనాలు భారీగా పెరిగిపోయాయి. ఈ సినిమాతో రాశి ఖన్నా కచ్చితంగా బ్లాక్ బస్టర్ విజయం సొంతం చేసుకుంటుందని , ఈ సినిమాతో కచ్చితంగా టాలీవుడ్ లో కం బ్యాక్ అవుతుందని అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి ఈ సినిమా రాశి ఖన్నాకు ఎలాంటి అ దృష్టాన్ని తెచ్చి పెడు తుందో చూడాలి.



## రుక్మిణికి స్టైల్‌తో ఎలా మెస్మరైజ్ చేయాలో తెలుసు



## ఎంత అందం! సారా అర్జున్ తన లేటెస్ట్ ఫోటోలో చాలా అద్భుతంగా ఉంది

# ముందే టీజర్‌లో సీక్వెల్ షాట్స్..కానీ సినిమాలో..



టాలీవుడ్ టు బాలీవుడ్ వరకు ఇప్పుడు సీక్వెల్స్ ట్రెండ్ నడుస్తోంది. పాన్ ఇండియా సినిమాల పరంపరలో క్రేజీ సినిమాలకు సీక్వెల్స్ కూడా అదే స్థాయిలో తెరపైకొస్తున్నాయి. ప్రేక్షకులు కూడా ఈ తరహా మూవీస్‌పై అమితాసక్తిని చూపిస్తుండటంతో మేకర్స్, డైరెక్టర్స్, హీరోలు కూడా సీక్వెల్స్ చేయడానికి ఇష్టపడుతున్నారు. వాటికే ప్రధాన ప్రియారిటీ ఇస్తున్నారు. బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లని రాబడుతుండటంతో ఇప్పుడు ఏ భాషలో చూసినా సీక్వెల్స్ గురించే చర్చ జరుగుతోంది. ప్రేక్షకులు క్రేజీ సీక్వెల్స్‌పై ఆసక్తిని చూపిస్తుండటం, ఇవి బాక్సాఫీస్ వద్ద ఊహించని విధంగా వసూళ్ల వర్షాన్ని కురిపిస్తుండటంతో డైరెక్టర్ ప్రేక్షకుల్లో మరింత ఇంట్రెస్ట్‌ని క్రియేట్ చేయడం కోసం సరికొత్త జిమ్మిక్కులు చేస్తున్నారు. ఫస్ట్ పార్ట్ రిలీజ్‌కు రెడీ చేస్తూనే దానికి సంబంధించిన టీజర్‌ని రిలీజ్ చేయకుండా ఆడియన్స్‌ని సర్‌ప్రైజ్ చేస్తున్నారు. పార్ట్ 1కి సంబంధించిన సీన్స్‌ని చూపించకుండానే పార్ట్ 2 సీన్స్‌తో టీజర్‌లని కట్ చేస్తూ సీక్వెల్స్‌పై అంచనాలు పెంచేస్తున్నారు. ఈ ఫార్ములాకు ముందు శ్రీకారం చుట్టిన డైరెక్టర్ ప్రశాంత్ నీల్. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా ఆయన తెరకెక్కించి హైవోల్టేజ్ యాక్షన్ డ్రామా –సలార్–. పృథ్వీరాజ్ సుకుమారన్ కీలక పాత్రలో నటించిన ఈ మూవీకి సీక్వెల్‌గా –సలార్ 2–ని కూడా ప్లాన్ చేయడం తెలిసిందే. అయితే సినిమాపై హైప్‌ని పెంచడం కోసం –సలార్–కు సంబంధించిన టీజర్‌ని విడుదల చేసి సరికొత్త స్ట్రాటజీకి తెరలేపిన విషయం తెలిసిందే. క్యారెక్టర్ ఆర్టిస్ట్ టీనూ ఆనంద్ –సింపుల్ ఇంగ్లీష్..లయన్, చీతా, టైగర్, ఎలిఫెంట్..వెరీ డేంజరస్...బట్..నాట్ ఇన్ జురాసిక్ పార్క్. బికాజ్ ఇన్ దట్ పార్క్ దేర్ ఈజ్ ఏ.. అంటూ పార్ట్ 2కి సంబంధించిన సీన్‌ని చూపించి సినిమాపై హైప్ పెంచేశాడు. –సలార్–లో ఈ సీన్ లేకపోవడంతో ఫ్యాన్స్ చాలా వరకు నిరుత్సాహానికి గురయ్యారు. ఇదే ఫార్ములాని డైరెక్టర్ సుకుమార్ –పుష్ప– కోసం ఫాలో అయ్యాడు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా లెక్కల మాస్టారు తెరకెక్కించిన పాన్ ఇండియా వండర్ –పుష్ప–. దీనికి సీక్వెల్‌గా –పుష్ప 2–ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చిన విషయం తెలిసిందే. అయితే సినిమాపై హైప్‌ని పెంచడం కోసం డైరెక్టర్ సుకుమాక్ పార్ట్ 3 –పుష్ప :ది ర్యాంపేజ్–కు సంబంధించిన టీజర్‌ని విడుదల చేసిన హైప్ క్రియేట్ చేశాడు. బన్నీ ముసుగు ధరించి పోలీసులుకు దొరక్కుండా తప్పించుకుని తిరుగుతూ కనిపించడం, ఈ వార్తలు జోరుగా టీవీల్లో ప్రసారం చేయడం..అది చూసి జనం –పుష్ప– కోసం మదనపడటం.. అడవిలో చిరుతకు ఎదురుపడటం, బన్నీ కోసం ఊరూరా పోలీసులు గాలిస్తున్నట్టుగా చూపించడం తెలిసిందే. ఈ సీన్‌లేవీ –పుష్ప2–లో లేవు. –పుష్ప 3–కి సంబంధించిన సీన్‌లు అని –పుష్ప 2– రిలీజ్ తరువాత అందరికి క్లారిటీ వచ్చింది. ఇప్పుడు ఇదే స్ట్రాటజీని బాలీవుడ్

మూవీ –ధురంధర్– కోసం ఉపయోగించాడు డైరెక్టర్ ఆదిత్యధర్. పార్ట్ 1 రిలీజ్ టైమ్‌లో రిలీజ్ చేసిన టీజర్‌లో –ధురంధర్ 2:ది రివేంజ్–కి సంబంధించిన హార్డ్ కోర్ యాక్షన్ సీన్స్‌ని చూపించడంతో సినిమాపై సహజంగానే హైప్ క్రియేట్ అయింది. అయితే పార్ట్ 1లో టీజర్లో చూపించిన సన్నివేశాల్లో చాలా వరకు కనిపించకపోవడంతో పార్ట్ 2లో వీటిని చూపిస్తారని తేలడంతో ఇప్పుడు అంతా –ధురంధర్ 2:ది రివేంజ్– కోసం ఎదురు చూస్తున్నారు. ఇలా సీక్వెల్స్‌పై క్రేజ్‌ని క్రియేట్ చేయడం కోసం డైరెక్టర్స్ ఎంచుకున్న కొత్త ఫార్ములా మంచి ఫలితాలని అందిస్తుండటంతో రానున్న రోజుల్లో మరి కొంత మంది దర్శకులు సీక్వెల్స్ కోసం ఇదే ఫార్ములాని ఫాలో కావడం ఖాయం.